నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
మంగళవారం , 14 అక్టోబర్ 2025
పేజీలు 16





# జర్నలిస్టు నుంచి లంచం వసూలు..




ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయం

# వీఆర్వో అవినీతి బట్టబయలు..



జర్నలిస్ట్ నుంచి లంచం తీసుకుంటున్న అమిద్యాల వీఆర్వో

## ఉరవకొండ ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి జలగలు.

**కాసులిస్తేనే పౌరులకు రెవెన్యూ సేవలు**

**ఇంచార్జ్ ఎమ్మార్వో పేరుతో ఫోర్జరీ సంతకాలు**

**చేయి తడిపితేనే వీఆర్ఓ సంతకాలు**

**స్థానిక తహసిల్దార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్న విమర్శలను బాధితులు వ్యక్తం చేస్తున్నారు. కాసులు ఇస్తేనే రెవెన్యూ సేవలు అందుతున్నాయని, చేయి తడిపితే గాని కొందరు వీఆర్వోలు ధ్రువీకరణ పత్రాలపై సంతకాలు చేయడం లేదని బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అడిగినంత లంచం ఇస్తే చాలు రికార్డుల్లో ఎలాంటి వివరాలు నమోదు చేయకుండానే ఎమ్మార్వో సంతకాలు సైతం ఫోర్జరీ చేసేంత దుస్సాహసానికి తెగబడుతున్నారు.**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తాజాగా మండలంలోని అమిద్యాల గ్రామానికి చెందిన వీఆర్వో అవినీతి బట్టబయలైంది. ఏకంగా అదే గ్రామానికి చెందిన జర్నలిస్టు నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్ ధ్రువీకరణ కోసం లంచం తీసుకున్న తాజా ఉదంతం సోమవారం వెలుగులోకి వచ్చింది. తనతో పాటు ఆర్ఐ, ఇన్చార్జి ఎమ్మార్వో (డిటీ ) చేయి తడపాల్సిందేనని, తనతో కలిపి వారిద్దరికీ రూ 1500 చొప్పున రూ 4,500 ల లంచాన్ని వీఆర్వో డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఖంగు తిన్న జర్నలిస్టు చేసేది లేక రూ 3000 లంచం ఇచ్చేందుకు అంగీకరించాడు. వెంటనే అడిగినంత లంచం సమర్పించి ధ్రువీకరించిన ఓనర్ షిప్ సర్టిఫికెట్ ( పొలంలో డిపి ఏర్పాటు ) తీసుకున్నాడు. కేవలం సంతకాలతో కూడిన ధ్రువీకరణ పత్రంలో ఎలాంటి అధికారిక సీలు లేకపోవడంతో బాధిత జర్నలిస్టు అనుమానం వ్యక్తం చేస్తూ ప్రస్తుత ఇన్చార్జ్ ఎమ్మార్వో ( డిటీ ) వద్ద ఆరా తీశారు. ఆయనను వివరణ కోరగా తాను ఈరోజు ( సోమవారం ) ఎలాంటి ఓనర్ షిప్ సర్టిఫికెట్ ( పొలంలో డిపి ఏర్పాటు ) పై సంతకాలు చేయలేదని, అలాంటివి మా రికార్డుల్లో కూడా నమోదు కాలేదని సమాధానం ఇచ్చారు. ధ్రువీకరణ పత్రంలో ఎమ్మార్వో లేదంటే ఇన్చార్జ్ ఎమ్మార్వో ( డిటీ ) సంతకాలు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, అందులో ఎవరితోనో ఫోర్జరీ సంతకాలు చేయించారని , ఇందులో ధ్రువీకరించిన సంతకాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని

మిగతా 3లో



### అనంత, నగర నడిబొడ్డులో

# కుప్పకూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న అపార్ట్మెంట్!!

**అపార్ట్మెంట్ కట్టి 15 నెలలే!!**

**38 మంది జీవితాలు గాల్లో దీపాలు!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఉన్న 38 కుటుంబాల వారు జీవితాంతం ఈఎంఐ, లు కడుతూ 50 లక్షలు 60 లక్షలు అప్పు తీర్చుకోవాలి!! అపార్ట్మెంట్ వాళ్లు స్థానిక ఇంజనీర్లకు చూపించి వివరణ కోరితే కచ్చితంగా ఐదు సంవత్సరాల్లో ఈ అపార్ట్మెంట్ కూలిపోతుందని చెప్పడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న 38 కుటుంబాలు!! జిల్లా ఎస్పీకి, కలెక్టర్కు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదులు!! తమకు పూర్తిగా న్యాయం చేయాలని లేకపోతే తీవ్రంగా నష్టపోతామని 38 కుటుంబాలు మీడియా సమావేశంలో ఆవేదన!! అనంతపురం నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న భాస్కర్ హోమ్స్ లో 108 ఫ్లాట్లు కట్టారు. అందులో 38 ఫ్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేశారు. 15 నెలలుగా తీవ్ర మానసిక శోభ గురవుతున్నారు ఆ 38 మంది కుటుంబాలు. పిల్లర్లు డ్యామేజీలు అయ్యాయి అపార్ట్మెంట్లో ఉన్న గోడలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి పైపై ప్యాచీలు

మిగతా 2లో



సూరి హోటల్ యజమానిని చూసి వెనక ఫ్లాట్ యజమాని కాలవ కబ్జా చేసిన దృశ్యం..

# అన్ని నన్నే అడిగితే ఎలా?!

నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఫిర్యాదుదారుడికి ఎదురైన సంఘటన..

**కమిషనర్ సమాధానంతో అవాక్కైన అర్జీదారుడు...**

**కాలవ కబ్జా పై వివరణ కోరిన పాత్రికేయుడికి ఇదే సమాధానం..**




02

**సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కూడా ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.**

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

# ఖాకీ 'కాఠిన్యం'



నాలుగవ పట్టణ సీఐ జగదీష్!!
అరాచక పాలన!
మైనర్ బాలుడిని యువతిని మోకాళ్ల దండన
20 సంవత్సరాల యువతి 17 సంవత్సరాల.
మైనర్ బాలుడు,
ఇద్దరూ కలిసి మూడు రోజుల క్రితం అదృశ్యమయ్యారు!!
ఆ ఇద్దరు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో పరిధిలో హోటల్లో పనిచేస్తున్నారు!!
మూడు రోజులుగా ఆ ఇద్దరు కనిపించకపోవడంతో యువతి తల్లిదండ్రులు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం!!
మూడు రోజుల తర్వాత ఇద్దరు తిరిగి హోటల్ వద్దకు రాగా హోటల్ వారు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు!!!
నాలుగో పట్టణ పోలీసులు గా వ్యవహరిస్తూ మోకాళ్ళ దండన వేయించారు!!

- మైనర్ జంట పై పోలీస్ రుబాబు!!
- **మానవ హక్కుల ఉల్లంఘనకు దారి తీసిన వైనం!!**
- **ఘటన పై మానవ హక్కుల సంఘాలు స్పందన ఏమిటి??**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఇలా ఇద్దరు వెళ్లిపోవడం చేస్తే ఇంకోసారి కఠిన చర్యలు తప్పవని బుద్ధిగా మసులుకోవాలని వారికి హితవు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేసినట్లు సమాచారం. ఇలాంటి ఘటనలపై మానవ హక్కుల సంఘాలవారు స్పందించి సమాజం దాడిలో నడిచే విధంగా తమ వంతుగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. మైనర్ జంటకు వారి తల్లిదండ్రులను లేదా బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాల్సింది.

02

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

### తెదేపా పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పేద మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలిచిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి.. సోమవారం హీరేహాళ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో దాసా నాయక్ తో పార్టీ కన్వీనర్ ర్యాలీలో పాల్గొన్నారు.. ఈ నేపథ్యంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలిచిన సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమ్మదని మోహన్ రెడ్డి అన్నారు.. ప్రతి కుటుంబానికి 15000 మేరకు ఆదా జరుగుతుందని అధికారులు వెల్లడించారు... డిప్యూటీ ఎంపీడీవో యోగానంద, పరిపాలన అధికారి, బలరాం రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, జూనియర్ అసిస్టెంట్ నారాయణ స్వామి, ఉపాధి హామీ సిబ్బంది, గులెప్ప తదితరులు పాల్గొన్నారు...

## అనంత, నగర నడిబొడ్డులో కుప్పకూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న అపార్ట్మెంట్!!

▸▸ మొదటి పేజీ తరువాయి



వేసి భాస్కర్ హోమ్ నిర్వాహకులు తమకు అంటగట్టారని తమకు ప్రాణహాన్ని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు ఇచ్చిన వారు ఎలా ఇచ్చారు తర్వాత క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు కూడా దీనిపై చూసి చూడనట్లు వ్యవహరించి అపార్ట్మెంట్ బాగున్నట్టు ఇచ్చారని, తమకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి భాస్కర్ హోమ్స్, సందర్శించి తమకు న్యాయం చేయాలని తాము నష్టపోయిన డబ్బును భాస్కర్ హోమ్స్ ద్వారా ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.

## బెలుగుప్ప పాఠశాలలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఈఓ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గుత్తి డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అదేవిధంగా పాటిల్ మల్లారెడ్డి పర్యవేక్షణలో దాతల సహకారంతో 2 లక్షల 50 వేల రూపాయల విలువగల 50 డెస్క్ లు విరు బ్యాక్ యనిమల్ హెల్త్ ఇండియా వారి సహకారంతో, లక్ష రూపాయలు విలువతో ఆర్ జి గుప్తా అసోసియేట్స్ చార్టెడ్ అకౌంట్ పూర్వ విద్యార్థి గంగాధర్ సహకారంతో నిర్మిస్తున్న ముఖద్వారం ఇనుప గేటు నిర్మాణ పనులను, 3లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఆర్చ్ ముఖద్వారం పనులను మల్లారెడ్డి గుత్తి డిప్యూటీ డి.ఇ.ఓ, హరికృష్ణ ఎంఈఓ2, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ రుద్రన్న మరియు ఉపాధ్యాయ బృందంతో కలిసి పర్యవేక్షించారు. తను చదువుకున్న బడికి రుణం తీర్చుకుంటూ, తను చదువుకున్న పాఠశాలకు దాతల సహకారంతో అభివృద్ధి పనులకు, బడి రూపురేఖలను మార్పుకు శ్రీకారం చుట్టిన మల్లారెడ్డికు, మరియు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్ రుద్రన్న మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 16న పేరూరులో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం... కోడి రామమూర్తి

**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని పేరూరు గ్రామంలో ఈనెల 16వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వాహకుడు కోడి రామమూర్తి పేర్కొన్నారు. సోమవారం కోడి రామమూర్తి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదవారికి పూర్తిగా ఉచిత ఆరోగ్య సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని శిబిరంలో కంటి ఆపరేషన్లు అర్హులైన వారికి బెంగళూరు తీసుకెళ్లి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించబడతాయని ఆయన తెలిపారు. అలాగే కంటి పరీక్షలు ఆపరేషన్లకు అవసరమగువారు ప్రతి ఒక్కరూ ఫోన్ నెంబరు, రెండు రేషన్ కార్డు ,రెండు ఆధార్ కార్డు, రెండు ఓటర్ కార్డు జిరాక్స్ కాపీలు ,మూడు ఫోటోలు తప్పకుండా తమ వెంట తీసుకురావాలని ఉచిత కంటి వైద్య శిబిర నిర్వాహకుడు కోడి రామమూర్తి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేసిన ఉషోదయ యానిమేటర్ యూనియన్

### వెలుగు ఆఫీసులో కనపడని ముఖ్యమంత్రి ఫోటో

### నిరసనకు దిగిన యానిమేటర్లు

**అధికారులు స్పందించక పోగా నిర్లక్ష్యం గా బయటికి వెళ్ళిపోవడం శోచనీయం**



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు మండలం లోని వెలుగు కార్యాలయం లో యానిమేటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పాలాభిషేకం చేశారు. గతంలో యువగలం పాదయాత్ర లో భాగంగా నాటి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గారికి యానిమేటర్లు కాలపరిమితి సర్కులర్ తొలగించాలని వినతిపత్రం అందచేశారు. ఇప్పుడు యానిమేటర్ల కాలపరిమితి తొలగించడం తో యానిమేటర్లు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పాలాభిషేకం చేశారు. ఇందులో కొసమెరుపు ఏంటంటే వెలుగు కార్యాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఫోటో లేకపోవడం తో యానిమేటర్లు అందరూ కలిసి అక్కడ ఉన్న సి. సి లను ప్రభుత్వం వచి 17 నెలలు అయిన ముఖ్యమంత్రి గారి ఫోటో ఎందుకు మీరు పెట్టలేదు అని నిరసనకు దిగారు .వెలుగు కార్యాలయం లోని సి. సి లు మాట్లాడుతూ మీరు వచ్చిన పని చూసుకొని పోవాలి కానీ మమల్ని అడగడానికి మీరు ఎవరు అని ఎవరి ఫోటో పెట్టాలో ఎవరి ఫోటో పెట్టకూడదు మాకు తెలుసు అని నిర్లక్షంగా సమాధానం చెపుతూ కార్యాలయం నుంచి బయటకి వెళ్ళి పక్కనే ఉన్న కస్తూరిబా స్కూల్ ఆవరణలో కూర్చుని కాలక్షేపం చేయడంతో అక్కడ ఉన్న యానిమేటర్లు అంత విస్తుపోయారు .దీని పై ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సి. సి ల పై తగు చర్యలు తీసుకోవాలని వెంటనే వెలుగు కార్యాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఫోటో పెట్టాలని యానిమేటర్లు కోరుతున్నారు.

## ప్రధాన రహదారిని ఆక్రమించుకున్నారు... చర్యలు తీసుకోవాలి

### తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఆవులన్న గ్రామ ప్రజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని ఆవులన్న గ్రామ ప్రజలు ప్రధాన రహదారి ఆక్రమించుకున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనిల్ కుమార్ కు సోమవారం గ్రీవెన్స్ లో వినితి పత్రం అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ కళ్యాణ దుర్గం ప్రధాన రహదారి నుండి ఆవులన్న గ్రామానికి 1.5 కిలోమీటర్లు ప్రధాన రహదారి గత కొన్ని సంవత్సరాల నుండి గుండ్లపల్లి రస్తాగా పూర్వం నుండి అందుబాటులో ఉందని, ఈ రోడ్డు 35 అడుగుల వెడల్పు ఉందని, ఈ రోడ్డు వెంబడి రాయదుర్గం బెలుగుప్ప వెంకటాద్రిపల్లి మీదగా అనంతపురంకి గత 30 సంవత్సరాలుగా సర్వీస్ నడుపుతున్నారని, కానీ కొందరు వ్యక్తులు 15 రోజులుగా ఈ రహదారిని ఆక్రమించుకొని ముళ్లకంచె వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు చెప్పిన వినకుండా దౌర్జన్యంగా కంచె వేస్తున్నారని, ఈ మార్గంలోనే కొంచెం సిసి రోడ్డు కూడా నిర్మించరని, ఆ రోడ్డును కూడా ఆక్రమించుకున్నారని, గత 15 రోజులుగా పంట పొలాలు పోయే రైతుల ఎద్దుల బండి, బస్సు ఎదురు ఎదురుగా వస్తే పోవడానికి వీళ్లు లేకుండా చాలా ఇబ్బందిగా ఉందని, కావున తహసిల్దార్ మా గ్రామ ప్రజల ఇబ్బంది మరియు బస్సు రావడానికి కోసం క్షేత్రస్థాయిలో వచ్చి రస్తా విషయం పరిష్కరించి, రస్తా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లిపిడ్ బేస్డ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ అనే అంశం పై ప్రసంగం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ లో లిపిడ్ బేస్డ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ అనే అంశం పై సోమవారం ప్రముఖ ఔషధ రంగ నిపుణురాలు, జేఎన్టీయూ హైదరాబాద్,కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ సుల్తాన్పూర్ నందు ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆచార్య డాక్టర్. ఎం.సునీత రెడ్డి ప్రసంగ కార్యక్రమము జేఎన్టీయూ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ సుల్తాన్ పూర్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం సునీతా రెడ్డి జేఎన్టీయూఏ పరీక్షా విభాగం వారి ఆహ్వానం మేరకు పీహెచ్డీ గ్రంథ మౌఖిక మూల్యాంకనానికి సోమవారం ఓటిపిఆర్ఐ అనంతపురం నకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ఓటిపిఆర్ఐ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి విన్నపం మేరకు లిపిడ్ బేస్డ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ అనే అంశం మీద విద్యార్థులను, ఉపాధ్యాయుల కు తమ ప్రసంగం ద్వారా విస్తృత అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆచార్యఎం సునీత రెడ్డి ప్రసంగిస్తూ సాంకేతిక పరంగా అదునాతనమైన లిపోజోమ్స్, నియోజోమ్స్ అనే ఔషధ పంపిణీ వ్యవస్థల రూపకల్పనను, మానవ శరీరంలో వాటి పనితీరును ఏ విధంగా పరిశీలించవచ్చునో తద్వారా వివిధ రుగ్మతలను నివారించడంలో ఔషధాల పరిపూర్ణ యోగాన్ని అధికతరం చేయడంలో మరియు ఔషధ దుష్ప్రభావ తీవ్రతను తగ్గించడంలో ఈ ఔషధ పంపిణీ వ్యవస్థల ఉపయోగాలను గురించి ఫైనల్ ఇయర్ బి ఫార్మసీ, ఫార్మా డీ విద్యార్థులకు విపులంగా వివరించారు. తదనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి గోపీనాథ్, డిప్యూటీ రిజిస్టర్ బి దుర్గాప్రసాద్, ఈ కార్యక్రమ సమన్వయకర్త ఏం మహేష్, ఇతర అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యానిమేటర్స్ కాలపరిమితిని రద్దు చేసినందుకు సీఎంకు పాలాభిషేకం

### పాల్గొన్న నాయకులు, వెలుగు సిబ్బంది



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం యానిమేటర్స్ పదవీ కాలం మూడు సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగిందని, ఆ జివోని కూటమి ప్రభుత్వం రద్దు చేసినందుకు టిడిపి నాయకులు ఎంపీపీ పెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, అవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, నాయకులు త్రివేది నాయుడు, అనిల్, ఏపిఎం సురేఖ, వివో లీడర్స్ భాగ్యమ్మ, గీతమ్మ, యానిమేటర్స్ తోకలిసి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు ఆర్థిక మంత్రి కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ గతంలో వెలుగులో పనిచేస్తున్న యానిమేటర్స్ కి పదవి కాలం మూడు సంవత్సరాలుగా గత వైఎస్ఆర్ ప్రభుత్వం నిర్ణయించబడిందని, ఆజీవోని కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు సంవత్సరాల కాల పరిమితి జీవోను రద్దు చేసినందుకు యానిమేటర్స్ అందరూ కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యనిమేటర్స్ పాల్గొన్నారు.

## అన్ని నన్నే అడిగితే ఎలా..?

▸▸ మొదటి పేజీ తరువాయి

నగర పరిధిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ఎంతో చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించి అర్జీదారులకు జవాబు దారి తనంగా ఉండాల్సిన బాధ్యతగల కమిషనర్ స్థాయి అధికారి అర్జీదారుడి తో అన్నమాట అందర్నీ అవాక్కయ్యేలా చేసింది. అర్జీదారుడు గ్రీవెన్స్ కార్యక్రమంలో కమిషనర్ సార్ టేబుల్ వద్దకు వెళ్లి సార్ నేను ఇది వరకే ఫిర్యాదు చేశాను. ఆ సమస్య పరిష్కారం కాలేదని చెప్పే ప్రయత్నం చేయగా.. ఇంతలోనే కమిషనర్ స్పందిస్తూ.. అన్ని నన్నే అడిగితే ఎలా..? వేరే టేబుల్ కు రెఫర్ చేశానని అర్జీదారుడికి సెలవిచ్చారు.

**కాలవ కబ్జా పై వివరణ కోరిన పాత్రికేయుడికి ఇదే సమాధానం..!**

నగరంలోని కోర్ట్ రోడ్ లో సూరి హోటల్ విస్తరణలో భాగంగా ఆ స్థల యజమాని పక్కనే ఉన్న ఏడు అడుగుల వెడల్పు గల కాలవను కబ్జా చేస్తూ కట్టడాలు ప్రారంభించాడు. సూరి హోటల్ యజమాని కాలవను ఆక్రమించడంతో ఆ వెనకే ఉన్న మరో ఇంటి ఓనర్ కూడా ఏడు అడుగుల వెడల్పు గల కాలవ స్థలాన్ని ఆక్రమించాడు. దీనిపై నేటి దినపత్రిక సూర్య కాలవ కాజేసి శీర్షికన ప్రచురించిన కథనంపై కమిషనర్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా.. అన్ని నన్నే అడిగితే ఎలా.. దానిపై నాకు అవగాహన లేదని చెప్పారంటే కమిషనర్ కు సమస్యలు, వాటి పరిష్కారాల పట్ల చిత్తశుద్ధి అవగతం అవుతుంది.

## ఖాకీ" కాఠిన్యం"

▸▸ మొదటి పేజీ తరువాయి

పోయి మైనర్ జంటను అనవసరంగా మోకాళ్ళ మీద కూర్చోబెట్టి శిక్షించాలనుకోవడం ఎంతవరకు సమంజసం. పిల్లలను దండించే స్థాయి నుంచి ప్రస్తుతం నడుస్తున్న సమాజంలో కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయాన్ని పోలీస్ పెద్దలు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల
# పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

**సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాలి.. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, అనంతపురం డివిజనల్ ఫారెస్ట్ గురు ప్రభాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ శివశంకర్, ఫారెస్ట్ రేంజ్ అధికారి సీతాపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కళ్యాణ్ దుర్గం విభాగం దీపా ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ... అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలన్నారు. అంతకుముందు సామాజిక వన విభాగం అటవీ శాఖ కు సంబంధించి ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం కింద జిల్లాలో ఆయా శాఖల పరిధిలో 2 నుంచి 3 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఒక శాఖకు 3 నుంచి 5 వేలు మొక్కలు నాటే లక్ష్యం ఇచ్చి వాటిని పూర్తి చేయాలని, సామాజిక వన విభాగం అటవీ శాఖ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. గ్రీనరీ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా జాతీయ రహదారులు , నీటి సౌకర్యం కలిగిన మొక్కలు నాటే విధంగా హెచ్ ఎన్ ఎస్ ఎస్ , మైనర్ ఇరిగేషన్ శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.పీఎం సూర్య ఘర్ పథకం కింద మున్సిపాలిటీలు, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వనం మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సామాజిక వన విభాగం ద్వారా ఆయా నర్సీలలో ప్రజలకు విరివిగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు తమకు కావలసిన మొక్కలను పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో 24 25 సంవత్సరంలో సామాజిక వన విభాగం ద్వారా ఇప్పటివరకు 13 నర్సరీలలో దాదాపుగా 26 లక్షల మొక్కలను పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో 5 లక్షల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారని ఇంకనూ 21 లక్షల దాకా వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సీతాఫలం, ఉసిరి, జామ ,నీలగిరి, సుంకేసరి, సీమ తంగేడు తదితర 15 రకాల మొక్కలు నర్సరీలలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం రైల్వే స్టేషన్లో
## రైలు ఎక్కుతూ కాలుజారి కిందపడిన వికలాంగుడు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కుతూ కాలుజారి కిందపడిన కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామ నివాసి ఉప్పర తిప్పే స్వామి, ఇతను కళ్యాణదుర్గం నుండి కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ లో ప్రయాణం చేయాలని రైలు ఎక్కుతూ కాలుజారి కింద పాటినాడు ఇతనికి రెండు కాళ్ళు దాదాపుగా కట్ అయిపోయినాయి. రైల్వే పోలీసులు ఉప్పర తిప్పేస్వామి అని గుర్తించి, వెంటనే రైల్వే సిబ్బంది కళ్యాణదుర్గం అంబులెన్స్ లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే ఆరోగ్య సిబ్బంది స్పందించి తిప్పేస్వామికి చికిత్స అందించడం జరిగినది. మరలా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై రాయదుర్గం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఉప్పర తిప్పేస్వామికి భార్య రామ్ అక్క కొడుకు ఉన్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఆర్డీఓ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పి జి ఆర్ ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించబడింది. సోమవారం ఈ కార్యక్రమానికి కొన్ని డివిజన్ స్థాయి శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జీ.వసంత బాబు, డివిజనల్ స్థాయి అధికారులు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## వెల్డన్ హెచ్ఎం గంధం శ్రీనివాసులు

**ఉపాధ్యాయుల కొరత నివారణలో సఫలీకృతం..**

**కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 14 మంది కొత్త డీఎస్సీ ఉపాధ్యాయులు**





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు కలిగిన కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల. అయితే ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉన్నప్పటికీ.. ఉపాధ్యాయుల కొరత వేధిస్తుండేది. ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల భర్తీ చేపట్టడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు కు పాఠశాల పరిస్థితి గురించి వివరించారు. జిల్లాలోనే అత్యధిక మంది విద్యార్థులు కలిగిన పాఠశాలకు నూతన డిఎస్సి ఉపాధ్యాయుల కేటాయింపులో డిఈఓ ప్రసాద్ బాబు సానుకూలంగా స్పందించడంతో కరణం చిక్కప్ప పాఠశాలకు 14 మంది నూతన డీఎస్సీ ఉపాధ్యాయులను తీసుకురావడంలో గంధం శ్రీనివాసులు కృషి ఫలించింది. సోమవారం నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు హెచ్ఎం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వెల్డన్ గంధం శ్రీనివాసులు అంటూ పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో త్రివిక్రమ రావు, గోవింద రాజులు, చిత్తయ్య, రాఘవేంద్ర, ప్రసాద్, హరి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఉపాధ్యాయులు

**స్వాగతం పలికిన ఉపాధ్యాయ సంఘాలు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భర్తీ చేసిన టీచర్ పోస్టుల్లో భాగంగా కుందుర్పి మండలంలో 42మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, తిప్పేస్వామిలు తెలిపారు. మండలంలో 8పాఠశాలల్లో 42 మంది ఉపాధ్యాయులు తమ విధుల్లో చేరారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) మరియు ఎస్టియు మండల నాయకులు వేరు, వేరుగా వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, రవికుమార్, మైలరప్ప, రవి, కృష్ణమూర్తి, రెవన్న తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై ప్రజలకు అవగాహన

**గుమ్మగట్ట బైక్ ర్యాలీలో ఎంపీడీవో వి జయరాములు**



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల కేంద్రంలో ఎంపీడీవో జయ రాములు ఎంపీపీ భవాని ఆధ్వర్యంలో సోమవారం , సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై బైక్ ర్యాలీ ఎంపీడీవో కార్యాలసిబ్బంది కార్మికులు కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి వీధుల ర్యాలీ నిర్వహించారు.ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాములు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రతి అడుగు" జీఎస్టీ 2.0 పారదర్శక భార త్, అభివృద్ధి ప్రజల శ్రేయస్సు కోసం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మరో చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు నేరుగా లాభం కలిగే విధంగా పన్నులు తగ్గించడం హర్షించ దగ్గ విషయమని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోజువారీ సరుకులు అంటే ఆహార పదార్థాలు, పాలు, పప్పులు, గోధుమ, బియ్యం టీవీలు ఫ్రిడ్జ్ మొదలగు సరుకుల పై పన్ను పూర్తిగా తొలగించి అనగా పన్ను లేకుండా చేయడం ద్వారా ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం అని దేశ ప్రజలకు తెలియ జేశారు. మధ్య తరహా వస్తువులు అనగా కిచెన్ ఉపకరణాలు, విద్యుత్ పరికరాలు మొదలగు వస్తువు లపై జీఎస్టీ 12శాతం నుంచి 5 శాతం కు తగ్గించడం జరిగింది. పన్ను వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగరాజు సచివాలయ సిబ్బంది రామాంజనేయులు, కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి సిగ్గుచేటు

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ గవాయి పై కోర్టులోనే ఓ న్యాయవాది చెప్పుతో దాడి చేయడం సిగ్గుచేటని ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నాయకులు ,కార్యకర్తలు నల్లజెండాలు పట్టుకొని నిరసన తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి గవాయి పై న్యాయవాది దాడి ... భారత రాజ్యాంగంపై చేసిన దాడిని అని పేర్కొన్నారు. దాడి చేసిన న్యాయవాదిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారు కదరప్ప, యువసేన జిల్లా అధ్యక్షులు భాణాసి శీను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, నార్పల పుల్లప్ప , సెట్టూరు మండల నాయకులు ఎట్టి తిప్పే స్వామి, వసురప్ప, వెంకటేశులు , సోషల్ మీడియా కళ్యాణదుర్గం నియోజకవర్గం తాలూకా కన్వీనర్ ఎనుముల కార్తీక్ , తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నుంచి లంచం వసూలు ...

» మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. ఇలాంటి అవినీతి ఘటనలు కార్యాలయంలో ఇంకెన్ని జరుగుతున్నాయోనని కార్యాలయ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు నుంచి లంచం తీసుకున్న వీఆర్వో అవినీతి తతంగాన్ని తక్షణమే విచారించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు జర్నలిస్టులు ఇంచార్జ్ తహసీల్దారును డిమాండ్ చేశారు.

## డాక్టర్ల సమ్మెకు పీహెచ్సీ సిబ్బంది సంఘీభావం



**వజ్రకరూర్, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వైద్యాధికారులు తమ డిమాండ్ల సాధన కోసం గత రెండు వారాలుగా సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వజ్రకరూర్ ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్ తెలిపారు. సోమవారం డాక్టర్ల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది తమ వంతు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పీహెచ్సీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం వైద్యాధికారులకు తమ మద్దతు ప్రకటిస్తూ ప్రభుత్వం వారి పట్ల మొండి వైఖరి విడనాడి వారి డిమాండ్లను పరిష్కరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సుజాత, ఫార్మాసిస్ట్ రామచంద్ర, ఎం ఎన్ హెచ్ పి భారతి, సచివాలయ ఏఎన్ఎం బి. లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, సిబ్బంది అనిత తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటాం

### ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ప్రొహిబిషన్ మరియుఎక్సైజ్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బెల్టు షాపుల నిర్మూలనలో భాగంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ వారి సిబ్బంది, కర్ణాటక మద్యం అమ్మడం రవాణా చేయు వారిపై దాడులు చేయుచు ఉదయం 08.00 గంటలకు పి టి ఆర్ పల్లి దిగువ తాండ గ్రామంలో 12షార్ట్ విస్కీ 180 ఎంఎల్ ఆంధ్ర మద్యం సీసాలు సీజు చేసి మూడే మల్లేష్ నాయక్ అను ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే ముదిగల్లు గ్రామంలో మద్యాహ్నం 12.30 సమయంలో వెంకటేష్ నాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఆంధ్ర మద్యము 10 కేరళ మెల్ టెట్ ఫైన్ విస్కీ బాటిల్స్ సీజు ఇద్దరు వ్యక్తులు మీద కేసులు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా అక్రమంగా మద్యము అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ దాడులలో డి సోమశేఖర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, కళ్యాణదుర్గం, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, జి శంకరనారాయణ, సిబ్బంది ఐ పీరునాయక్, ఇమ్రాన్, హెడ్ కానిస్టేబుల్స్, ఎం నరసరాజు, ప్రతాప్, కానిస్టేబుల్స్ దాడులలో పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ

### గ్రామాలలో బెల్ట్ షాపులను అరికట్టాలి



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ - రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా తలారి రంగయ్య మాట్లాడుతూ కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బెల్ట్ షాపులను అరికట్టకపోతే వైఎస్సార్సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో దాడులు చేస్తామని హెచ్చరించారు. నెల రోజుల సమయంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేయకపోతే, అనంతపురం జిల్లా వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం అరికట్టాలి


### వైసీపీ సమన్వయకర్త దీపికమ్మ




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు హిందూపురం నియోజకవర్గంలో నారా వారి కల్తీ యన్ బ్రాండ్ మద్యం అనే నినాదంతో కల్తీ మద్యంకు వ్యతిరేకంగా నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్ దీపక ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వెళ్లి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియన్ దీపక మాట్లాడుతూ హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న ఇక్కడ బడులు గుడులు అని తేడా లేకుండా ప్రతి పల్లెలో, వార్డులలో బెల్ట్ షాపును కూటమి ప్రభుత్వం నాయకులు నిర్వహిస్తున్నారని మహిళలు ఇంటి నుంచి బయటికి రావాలంటే బిక్కుబిక్కుమని భయంతో తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్నమయ్య జిల్లా ములకల చెరువులో అధికార పార్టీకి చెందిన నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీనాయకులు గడించిన అక్రమ సంపాదనను ఓటమి నాయకులు పంచుకుంటున్నారన్నారు.దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, అనుబంధ విభాగాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో అక్టోబర్ 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాలు

### అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ




అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం లో కార్డియో పల్మనరీ రిససిటేషన్ అవగాహన వారోత్సవాలను అనస్థీషియా ప్రధాన విభాగాధిపతి ఏ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనెడిక్ట్ హాజరయ్యారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని సి. పి.ఆర్ ద్వారా కాపాడితే వారి కుటుంబానికి ఎంతో మేలు చేసినట్లు ఉంటుంది అని అన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎల్.సుబ్రమణ్యం మాట్లాడుతూ మెదడు కు రెండు నుంచి మూడు నిమిషాలు వరకు ప్రాణ వాయువు అందకపోయినా కోలుకోలేని నష్టం వాటిల్లుతుంది కావున ఆ సమయం లో తక్షణమే సి.పి.ఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడొచ్చు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనెడిక్ట్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కి సి. పి.ఆర్ పైన అవగాహన కలిగి ఉండటం తప్పని సరి అని అన్నారు. అనస్థీషియా ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ నవీన్ మాట్లాడుతూ సామాన్యుడు కూడా సి. పి.ఆర్ యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకోవడం ద్వారా,ఇరుగు పొరుగు వారికి చెప్పడం ద్వారా ఎంతో మందిని అత్యవసర పరిస్థితుల్లో రక్షించవచ్చు అన్నారు.ఈ సందర్భంగా ఎంబిబిఎస్ విద్యార్థులకు,పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లకు క్విజ్,సమాజంలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్.జి. ఓ లు మరియు యూత్ క్లబ్ లు ఎవరైనా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కోసం అనస్థీషియా విభాగాన్ని సంప్రదించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో అనస్థీషియా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ మధుసూదన్,శ్రీహరి బాబు,ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ మనోహర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్ సుమన్ గోపీచంద్,డాక్టర్ లలిత భవాని,పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు,2025 వ బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎస్టీ భారం తగ్గించడం కాదు...

# మద్యం భారం తగ్గించండి

### ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదాకు గండి కొట్టండి

### సీఎం చంద్రబాబును కోరిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

### పేద ప్రజల డబ్బులు ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకుల జేబిలోకి వెళుతోంది

### ప్రజల ప్రాణాలను బలికొంటున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలంటూ ఎక్సేంజ్ పోలీస్ స్టేషన్లో వినతి అందించిన వైసీపీ మాజీ ఎంపీ తలారి రంగయ్య

### మద్యం బాటిళ్ల మీద డబ్బు సంపాదిస్తూ గుళ్ళకు గోపురాలకు వైద్యానికి విరాళలు ఇస్తున్నట్టు ఫోజు కొట్టడం ఏంటని ఎమ్మెల్యే సురేంద్రబాబు పై మాజీ ఎంపీ తలారి రంగయ్య వ్యాఖ్యలు

### కళ్యాణి వైన్స్ దందా గురించి నియోజవర్గ ప్రజలకు తెలుసులే

### ఎమ్మెల్యే దందాపై నిప్పులు చెరిగిన మాజీ ఎంపీ తలారి రంగయ్య





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : జీఎస్టీ భారం తగ్గించడం కాదు మద్యం భారం తగ్గించండి, ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆదాకు గండి కొట్టండి అంటూ వైసిపి నేత, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఘాటుగా విమర్శలు చేశారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని పేద ప్రజల రక్తాన్ని పీడిస్తున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలని వైసీపీ అధిష్టానం పిలుపుమేరకు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు కల్తీ మద్యంపై ఎక్స్చేంజ్ సీఐ సోమశేఖర్ కు వినతి పత్రం మాజీ ఎంపీ అందించారు. అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ బెల్ట్ షాపుల దందాలో టీడీపీ ఎమ్మెల్యేలకు, నాయకుల జోబీలోకి పేదల డబ్బులు వెళుతుందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఎమ్మెల్యే చేస్తున్న దందా అంతా, ఇంత, కాదంటూ బెల్ట్ షాపు నిర్వహణ ఆయన కనుసన్నుల్లో దందా జరుగుతుందని ఆరోపించారు. బెల్ట్ షాప్ ల ద్వారా ప్రభుత్వ ఆదాయనీకి గండి పడుతుందని హెచ్చరించారు. సొంత డబ్బులు, సొంత నిధులు అంటూ పేదవాని డబ్బులు మద్యం ద్వారా ఎమ్మెల్యేలకు టిడిపి నాయకులకు చేరుతుందని వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన ధర ఎంత, కళ్యాణ్ వైన్స్ లో అమ్ముతున్న ధర ఎంత, అంటూ ఎద్దేవా చేశారు. పట్టణంలో ఉండే కళ్యాణి వైన్స్ షాపు ఏ మాదిరిగా దందా జరుగుతుందో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అన్నారు. కళ్యాణదుర్గం నియోజవర్గంలో నూతిమడుగులో 11 బెల్ట్ షాపులో ఉన్న మాట వాస్తవం కాదంటూ నిలదీశారు. మద్యం ద్వారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తున్నాడని ఎద్దేవ చేశారు. మద్యం బాటిల్ల మీద సంపాదిస్తూ గుళ్ళకు, గోపురాలకు, వైద్యానికి విరాళాలు ఇస్తున్నానంటూ ఫోజు కొట్టడం ఏంటని ఎమ్మెల్యేని రంగయ్య ఘాటుగా నిలదీశారు. రాబోయే రోజులలో వైసీపీ మహిళా విభాగం ద్వారా బెల్ట్ షాపులపై నేరుగా మేమే ధర్నా చేస్తామంటూ ఆయన వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం బాటిల్స్ తీసుకోవరావటానికి భయపడే వారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు గోళ్ళ సూర్యనారాయణ, గుద్దెల నాగరాజు, ఎమ్మెస్ రాయుడు, హనుమంత రాయుడు, చంద్రశేఖర్, సుధీర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హరి నాయకులు ఎనుములదొడ్డి విజయ్, మల్లాపురం మల్లికార్జున, షేక్షావలి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎన్" బ్రాండ్ సృష్టికర్తలపై చర్యలు తీసుకోవాలి.

### ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలి.

### ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేసిన వైఎస్సార్సీపీ శ్రేణులు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : నారావారి నకిలీ మద్యం కుంభకోణంపై సీబీఐ తో విచారణ జరిపించి, "ఎన్" బ్రాండ్ సృష్టికర్తలెవరో తెలుసుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులను డిమాండ్ చేశారు. కేంద్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా రాయదుర్గం పట్టణంలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక మెట్టు కార్యాలయం వద్ద నకిలీ బ్రాండ్ మద్యం సీసాలను ధ్వంసం చేసి, అక్కడి నుండి కణేకల్లు రోడ్డు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి, పార్టీ సీఈసీ సభ్యులు ఉపేంద్ర రెడ్డి, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్పతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుండి ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకుని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం. మోహన్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ మద్యం గుట్టు పూర్తి స్థాయిలో తేలేంతవరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు, దాబాలు, గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు విస్తృత తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. దీని వెనుక ఎంతటి వారున్నా వెంటనే అరెస్ట్ చేసి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని, వైన్ షాపుల కెటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని, సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలని, బడులు, గుడులు, ఫబ్లిక్ స్థలాల్లో షాపులు ఏర్పాటు చేసిన వైన్ షాపులు, బార్ల లైసెన్సులు రద్దు చేయాలని, బెల్టు షాపు నిర్వాహకులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం లో నకిలీ మద్యం గుట్టు రట్టు చేసి, సూత్ర ధారులు, పాత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ వినతి పత్రాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారులకు పంపాలని కోరుతూ ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, నాయకులు వి. అంపారెడ్డి, వీరభద్రా రెడ్డి, దొడగట్ట కిష్టప్ప, చుంచుల నాగప్ప, మాధవరెడ్డి, ఆనంద్ రెడ్డి, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, రాయదుర్గం గుమ్మగట్ట, డి.హీరేహాళ్ మండలాల కన్వీనర్లు రామాంజినేయులు, కాంతారెడ్డి, రవీంద్రారెడ్డితో పాటు కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ అనంబంధ సంఘాల నాయకులు, సోషియల్ మీడియా మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారావారి నకిలీ లిక్కర్ తో.. మద్యాంధ్రప్రదేశ్‌గా ఏపీ మారింది

**మద్యం షాపులు, బెల్టు షాపుల్లో నకిలీ మద్యాన్ని టీడీపీ వాళ్లు అమ్ముతు న్నారు..**

**నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు చంద్రబాబు**

**పెనుగొండ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ , వైసీపీ నాయకులు నిరసన**

**సోమందేపల్లి ,మేజర్ న్యూస్:** పెనుకొండ పట్టణం లోని సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షు రాలు ఉషశ్రీ చరణ్ , వైయస్ఆర్సీపీ నాయకులు నారా వారి కల్తీ బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కల్తీ మద్యం అరికట్టాలి, కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్, నారా వారి సారా అరికట్టాలి అంటూ నినాదాలు, కూటమి ప్రభుత్వ నేతల్ని వెంటనే అరెస్ట్ చేయా లని డిమాండ్ చేశారు ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియా తో ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి చంద్రబాబు నాయుడు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టు న్నారని ఆరోపించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలు స్తోందన్నారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమో కాని, లిక్కర్ సిండికేట్ల తో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీనాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగు తోందని విమర్శిం చారు. మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామస్థాయి వరకూ విస్తరించిన బెల్టు షాపుల మాఫియా లకు, కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డురాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారు. ఉద్దేశ



పూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగిం చారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే. బెల్టుషాపులు టీడీపీ వాళ్లవే. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు టీడీపీ వాళ్లవే. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే. వాళ్లు తయారుచేస్తారు. ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపుల ద్వారా, మీ బెల్టుషాపు ల ద్వారా అమ్ముతారన్నారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమే నన్న వార్తలు దిగ్భ్రాం తిని కలిగిస్తున్నా యని వాపోయారు. లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణా లకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటు న్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడి గా మద్యం విక్రయా లను పెంచారు. మార్ట్‌లు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరి చారు. ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపె ట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు తెరిచారు. ఇంత విచ్చలవిడిగా తాగిస్తున్నా సరే, కాగ్ నివేదికల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదునెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పు డు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం రూ.6,782.21 కోట్లు కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం రూ. 6,992.77 కోట్లు మాత్రమే వచ్చింది. కేవలం 3.10% వృద్ధి మాత్రమే. ఎక్కడైనా ప్రతిఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదు. అంటే దీని అర్థం, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని, సిండికేట్ల రూపంలో, కల్తీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా అర్థమన్నారు. కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీ మలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయి. కాని విచారణ, దర్యాప్తు తూతూమంత్రంగానే సాగుతున్నాయి. కారణం, ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీవాళ్లే. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండిఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషా పుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారు. కాని అలా జరగలేదన్నారు. మీ సొంత ఆదాయాల కోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా.. ? అంటూ ప్రశ్నించారు. ఇక్కడున్న మంత్రి సవిత అయితే తన సొంత గ్రామం అయినా రాంపురంలో స్వాతంత్రం వచ్చిన ప్పుడు నుంచి లేని వైన్ షాప్ ఈ ప్రభు త్వంలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తం గా వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు బెల్ట్ షాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేయాలి దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలన్నారు. నకిలీ మద్యంపై దక్షిణ మే సిబిఐ దిర్యాప్తు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు చేపట్టాలి. వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి అనర్హులను తొలగించాలి, మద్యం షాపులను మళ్ళీ ప్రభుత్వం మీద నిర్వహించేల చెరువు చూపాలి అలాగే మద్యం విక్రయ వేళలు తగ్గించాలన్నారు. బడులు, గుడులు పబ్లిక్ ప్లేసులలో ఏర్పాటుచేసిన వైన్ షాపులు బార్ల ఎసెన్సులను రద్దు చేయమని ప్రభుత్వా నికి సిఫార్సు చేయాలని ఎక్సైజ్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి,మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజ కవర్గం లోని పలువు రు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్య సేవలు చేయించుకొని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ ,చేనేత జోలి శాఖల మంత్రి సవితమ్మ తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు మంత్రి పంపిణీ చేయడం జరిగింది. పెనుకొండ మండలం గుట్టూరు గ్రామానికి చెందిన రపిక్ అహ్మద్ రూ. 2,71,864, వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన డి.ఆంజనేయులుకు రూ. 41,240, పరిగి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన కిష్టప్ప కు రూ.1,76,919 లు చెక్కలు మంత్రి పంపిణీ చేశారు. నియోజకవ ర్గంలోని పలువురికి



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేసి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, తమ కష్టాసుఖాలలో పాలుపంచుకుంటూ తమకు ఆదికొంటున్న మంత్రి సవితమ్మలకు బాధితులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్

**కదిరి, మేజర్ న్యూస్ :** అధికార పక్షం, ప్రతిపక్షం అయినా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రజా దర్బార్ కొనసాగించారు. సోమవారం పట్టణంలో రోడ్లు భవనాల అతిథి గృహం నందు ఎమ్మెల్యే కందికుంట కార్యక్రమాన్ని కొనసాగించారు. నియోజకవర్గం లోని ప్రజలు ఎమ్మెల్యే ప్రత్యక్షంగా కలవడం, వారి నుండి సమస్యల పట్ల వినతులు స్వీకరించారు. వెంటనే శాఖల అధికారులకు ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపడం వేగంగా కొనసాగింది. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి చేయడం ప్రజల నుంచి సైతం విశేష స్పందన



లభిస్తుంది. ఏదైనా చిన్న సమస్యలు ఉన్న ఎమ్మెల్యే ఫిర్యాదు చేస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని ఫిర్యాదుదారులు సైతం పేర్కొంటున్నారు. ప్రతిపక్షం, అధికార పక్షం అన్న తేడా లేకుండా ప్రజా అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే చర్యలు చేపడుతుండడం జరుగుతోంది.



## పర్యావరణం పై రైతులకు శిక్షణ తరగతులు

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఏడుకొండల ఫంక్షన్ నందు సోమవారం సే ట్రీస్, అనుబంధ సంస్థ గ్రీన్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు పర్యావరణ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇన్ఫో సిస్ సంస్థ ద్వారా కాలుష్యం నివారిం చాలని ఉద్దేశంతోనే ప్రతి ఒక్కరూ రైతులు మొక్కలు విరివిగా నాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సే ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ అరుణ్ కుమార్, సాయి చరణ్, గ్రీన్ ట్రీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మేడ చెన్నకృష్ణ తెలిపారు. ఆగ్రోస్ ఫారెస్ట్ ద్వారా అడవి లో మొక్కలు నాటడం వల్ల మొక్కలలో ఎక్కువ కాలుష్యం తీసుకుంటుందని ప్రతి రైతు తమ పొలంలో మొక్కలు నాటడం వల్ల వారి జీవనోపాధి పెరుగుతుందన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులు మొక్కలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు గోడ గడియారం వితరణ

**తలుపుల, మేజర్ న్యూస్:** మండలం లోని ఓబులరెడ్డిపల్లి గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు సోమవారం రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గోడ గడియారాన్ని అందించడం జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకుడు మన్సూర్ మాట్లాడు తూ ఇప్పటికే ప్రజలు నిత్యం తిరిగే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆఫీసులకు గోడ గడియారాలు



అందించామని, ఓబులరెడ్డిపల్లి లో కూడా ప్రజలకు వైద్య పరీక్షలకు ఉపయోగ పడే చక్కటి ఆరోగ్య కేంద్రం అని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్మో హన, సి. హెచ్.ఓ గీత, ఏ.ఎన్.ఎం అరుణ, బావాజీ పాల్గొన్నారు.



## మజీద్ ఏ ఉస్మాన్ ఏ ఘని భూమి పూజ

**పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్ల పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న మసీద్ ఏ ఉస్మాన్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. సందర్భంగా మసీదు నిర్మాణ శంకుస్థాపన కు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేత భూమి పూజ (దువా) కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే కందికుంట ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, ఇతర నాయకులు, మజీద్ కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన పలు కుటుంబాలు

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సవిత



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని నరసాపురం పంచాయతీ లోని కొత్తపల్లి, ముద్దిరెడ్డి పల్లి, బీరేపల్లి గ్రామాలకు చెందిని 8 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ పార్టీ వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరరు ఈ సందర్భంగా పెనుకొండ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రివర్యులు సవితమ్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోవిందరెడ్డి తిరుమలేష్ గోవిందరెడ్డి ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో ప్రయోజనం

### జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించడానికి సోమవారం పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి సత్యమ్మ గుడి వరకు లేబర్ డిపార్ట్మెంట్, కామర్స్, పరిశ్రమలు మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలపై అధికారులు ప్రజలకు వివరించారు. అనేక వస్తువులపై జీఎస్టీని 18 నుండి 5 శాతం మాత్రమే అమలు చేయడం వల్ల ప్రతినెల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక శాఖ అధికారి నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, సీఐ శివాంజనేయులు, బైక్ ర్యాలీలో పాల్గొన్న గిగ్ వర్కర్లు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

**తలమర్లలో పొంగి ప్రవహిస్తున్న చెరువు గంగలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జలహరతి.**

**పారుతున్న మరువ లో గంగకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి**



కొత్త చెరువు, మేజర్ న్యూస్: రైతుల సంక్షేమమే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు స్థానిక కూటమి ప్రజా ప్రతినిధులతో కలసి తలమర్లలో పొంగి ప్రవహిస్తున్న రాచెరువు మరువ వద్ద కొబ్బరికాయ కొట్టి పసుపు , కుంకుమ, పూలు,సారే గంగలో కలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ వర్షాలకు పొంగుతున్న చెరువు మరువ వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అన్ని ప్రాజెక్టులు నిండి జలాలతో కలకలలాడుతున్నాయని పేర్కొన్నారు. వీటివల్ల వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చి అన్ని చెరువులను నింపే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు రైతులు మంచి పంటలు పండించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. దేశానికి రైతు వెన్నెముకని రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందనీ పెద్దలు చెప్పిన మాటలను నిజం చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాగునీటి సంఘం రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ తలమర్ల సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి నరసింహులు జయచంద్ర మండల కన్వీనర్లు రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వాణిజ్య పనుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన

గోరంట్ల, మేజర్ న్యూస్ : జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం సర్కిల్ వాణిజ్య పన్నుల శాఖ జీఎస్టీ అధికారి( సిటిఓ) ఉత్తర్వుల మేరకు గోరంట్ల పట్టణంలో జీఎస్టీ అధికారులు జివిస్టి అకౌంటెంట్లు కలసి పలు దుకాణాల్లో సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పై, సోమవారం దుకాణ యజమానులకు, వినియోగదారులకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీఎస్టీ అధికారులు మాట్లాడుతూ భారతదేశం అంతటా అగ్రగామిగా ఉండాలని, భారతదేశం అన్నిట్లో ముందుండాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ అన్ని రంగాల్లో ముందుండాలని గొప్ప నిర్ణయంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతి కుటుంబానికి రూ. 15వేలు వరకు ఆదా అవుతుందని, జీఎస్టీ స్లాబ్‌లు నాలుగు నుంచి రెండు స్లాబ్‌లకు తగ్గించడం వల్ల రోజువారీ అవసరాల వస్తువులు తక్కువ ధరలో లభించటం, చిన్న వ్యాపారాలపై పన్ను భారము తగ్గడం, కొత్త వ్యాపారాలు సులభంగా ప్రారంభం కావడం, సాధారణ కుటుంబాలకు నెలసరి ఖర్చు తగ్గడం వంటి ప్రత్యక్ష ప్రయోజనాలు లభించనున్నాయని, ప్రధానంగా ప్యాకింగ్ చేసిన వస్తువులు కొనుగోలు చేస్తున్నప్పుడు వినియోగదారులు జాగ్రత్త వహించాల్సి ఉంటుందని, వినియోగదారుల వ్యవహారాల శాఖ గతంలో ఇచ్చిన మార్గదర్శకాలను సవరించడంతో స్థానిక దుకాణాల్లో కొంత గందరగోళం తలెత్తే అవకాశం ఉందని, సెప్టెంబర్ 22కు ముందు తయారై ప్యాకింగ్ చేసిన వస్తువులపై కొత్త ఎంఆర్పీతో స్టిక్కర్లు అతికించేందుకు అనుమతించిందని, దుకాణదారులు తమ దుకాణాలలో కొత్త ఎమ్మార్పీ ధరలు కు పాత ఎమ్మార్పీ



ధరలకు వ్యత్యాసాన్ని ప్రతి ఒక్క వినియోగదారునికి వివరించాలని, అదేవిధంగా కొత్త ఎమ్మార్పీ స్టిక్కర్లు, పాత ఎంఆర్పీ కనిపించేలా ఉండాలని, దీంతో వినియోగదాసులు అయోమయానికి గురికాకుండా కొత్త ధర ఏది, ఎంత మేర తగ్గింది అనే విషయాన్ని గుర్తించేలా ఉండాలని, లేదంటే కొందరు దుకాణదారులు పాత ధరలకే విక్రయించి అదనంగా వసూలు చేసే ప్రమాదం ఉందని, కొత్త జీఎస్టీ ధరలను వినియోగదారుల గుర్తించగలిగిన ప్పుడే జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు అందుతుందని, జీఎస్టీ కొత్త పన్ను శ్లాబుల ప్రకారం 5 శాతం లేదా 18 శాతం మాత్రమే ఉంటుందని, సెప్టెంబర్ 22వ తేదీ తర్వాత తయారు చేసే వస్తువులు, దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త ఎంఆర్పీ ముద్రించాల్సి ఉంటుందని, అయితే, మందులు, మెడికల్ సామగ్రికి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని, పాత వస్తువులు, ఔషధాలపై ఎంఆర్పీ మార్చడం తప్పనిసరి ఏం కాదు. కానీ, కొత్త స్టిక్కర్లు, ముద్రలు వేసి విక్రయించవచ్చు. అయితే, పాత ఎంఆర్పీ రేట్లు కనిపించాలని, కొత్త ధరలు తగ్గినట్లు స్పష్టంగా కనిపించాల్సి ఉంటుందని, వినియోగదారులు బిల్లులు చెల్లించేటప్పుడు బిల్లు అడిగి తీసుకుని అందులో కచ్చితంగా చెక్ చేయాలని, పాత ధర వేశారా, లేదా కొత్త ధర వేశారా చూడాలని పాత ధర వేసినట్లయితే దుకాణ యజమానిని ప్రశ్నించా లని, కొత్త ధరతో మాత్రమే కొనుగోలు చేయాలని, లేదంటే నష్టపోయే ప్రమాదం ఉందని, దుకాణదారులు కూడా పాత మీ స్టాక్ కానీ లేదా కొత్త సరుకు కానీ కొత్త జీఎస్టీ రేట్లతోనే విక్రయించాలని, పాత స్టాక్ కదా అని పాత ధరతో విక్రయిస్తామంటే ఆది కుదరదని, తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రకారమే ధర ఉండాలని, ఈ విషయాలను కొనుగోలుదారులు కచ్చితంగా గుర్తుంచుకోవా లని వారు వినియోగదారులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జివిస్టి అధికారులు, జివిస్టి అకౌంటెంట్లు, దుకాణయజమానులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఉరి వేసుకొని ఆత్మహత్య



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: అప్పుల బాధతో ఓ చేనేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం ధర్మవరం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ధర్మవరం పట్టణం 1 వార్డు శాంతినగర్లో మగ్గం నేర్చుకుంటూ జీవనం సాగిస్తున్న చేనేత కార్మికుడు సింగనమల కొండప్ప(49) వయసు సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చేనేత వృత్తి ద్వారా సరైన గిట్టుబాటు ధర లేక కుటుంబ పోషణ నిమిత్తం అప్పులు తీసినట్టు తెలుస్తోంది. అటు పోషించే శక్తి లేక ఇటు అప్పుల భారాన్ని మోయలేక ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడని బంధువులు పేర్కొంటున్నారు. మృతుడు కొండప్పకు భార్య వరలక్ష్మీ కుమారుడు బాలాజీ, కూతురు మీనాక్షి ఉన్నారు.ఇద్దరు పిల్లలు చదువుతున్నారు.

## సంతేబిదనూరు సమీపంలో వ్యక్తి దారుణ హత్య



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మండలం సంతేబిదనూరు గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు సమాచారం అందించడంతో డీఎస్పీ మహేష్ ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుడిని కర్ణాటక రాష్ట్రంలోని గౌరిబిదనూరు ప్రాంతానికి చెందిన పెయింటర్ నవీన్‌గా గుర్తించారు.పోలీసుల సమాచారం ప్రకారం, నవీన్ గత రాత్రి తన పనులు ముగించుకొని స్వగ్రామం వైపు వెళుతున్న సమయంలో దుండగులు దారిలో అడ్డుకుని దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు గుర్తించారు. డీఎస్పీ మహేష్ కేసు నమోదు చేసి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## క్రీడా పోటీలలో మెరిసిన యశోద పాఠశాల విద్యార్థులు : ప్రిన్సిపాల్ అనూప్.




ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ : క్రీడా పోటీలలో భాగంగా హ్యాండ్ బాల్ పోటీల్లో యశోద పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరచడం జరిగిందని ప్రిన్సిపాల్ అను ప్, డైరెక్టర్లు రవీంద్ర పృధ్విరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8 నుండి 13వ తేదీలలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్ట్స్ కళాశాలలో హ్యాండ్ బాల్ బాలికల విభాగం అండర్ -14, అండర్ 17, అండర్ 19 జరిగిన పోటీలలో పాల్గొని అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో అండర్ 14 గిరి చరణ్ 8వ తరగతి, మోక్షిత రాజ నాయక్ ఎనిమిదో తరగతి, అండర్ 17లో తేజ సాయి రెడ్డి 9వ తరగతి, తన్మయశ్రీ 9వ తరగతి, అండర్ 19 లో హరిని తొమ్మిదవ తరగతి, జనప్రియ ఎనిమిదవ తరగతి ఎంపిక కావడం జరిగిందన్నారు. వీరందరినీ డైరెక్టర్లు రవీంద్ర, పృధ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కృష్ణ దేవరాయ జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి



గోరంట్ల, మేజర్ న్యూస్ : విజయనగర సామ్రాజ్య రారాజు శ్రీ శ్రీ కృష్ణదేవరాయల వారి జయంతిని, వర్ధంతిలను అధికా రికంగా నిర్వహించవలసిందిగా స్థానిక తహసీల్దార్ మారుతీ కీ బలిజ కులస్తులు వినతిపత్రం సమర్పించారు. తెలుగు సంస్కృతి, సాహిత్యం, కళలు, విద్యా రంగాలలో అపార కీర్తి తెచ్చిన మహానుభావుడు శ్రీ కృష్ణదేవరాయ దేశానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవానికి ప్రతీకగా నిలిచారు. ఆయన పాలనలో ప్రజలకు శాంతి, సమృద్ధి, విద్య, వైద్యం, కళలకు విలువ లభించాయి. మహానుభావుడి జయంతిని వర్ధంతిని రోజులను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించడం ద్వారా యువతకు స్ఫూర్తి లభించును. అందుచేత, ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలోనే కాక జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, సాహితీవేత్తలు పాల్గొనేలా మీ ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళ డైరెక్టర్ సోమశేఖర్, పూలేరు హరి, నరేంద్ర, వేణు, కిషోర్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన కమిటీ ఎంపిక



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ధర్మవరం నూతన నగర కార్యవర్గాన్ని సోమవారం ఎంపిక చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖ వివేకానంద , ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వాసుదేవ్ మాట్లాడుతూ ఏబీవీపీ 78 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ దేశం కోసం భారత్ మాతాకీ జై అని దేశమే ఊపిరిగా చేసుకొని విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. నూతన నగర కమిటీ ఏకగ్రీవం... ఏబీవీపీ ధర్మవరం నగర కార్యదర్శిగా గిరివాల్మీకి, ఉపాధ్యక్షుడిగా అభిషేక్, సంయుక్త కార్యదర్శిగా సాయి, కేలో భారత్ కన్వీనర్ గా జస్వంత్, హాస్టల్స్ కన్వీనర్ గా బాల గణేష్, ఎస్ఎఫ్డి కన్వీనర్ గా అజయ్,సోషల్ మీడియా కన్వీనర్ చరణ్ గా తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

# వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్ ను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ ఇంచార్జ్ టీ.ఎన్. దీపికమ్మ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో “వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్”ను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు,కార్యకర్తల కష్టాలు, అన్యాయాల నమో దుకు డిజిటల్ బుక్కు మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎదుర్కొం టున్న అన్యాయాలు, కష్టాలు, ఇబ్బందుల ను ఈ డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు పక్కనపెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని విమర్శించారు. న్యాయం కోసం రికార్డు: జగనన్న ఇచ్చిన రక్ష కూటమి ప్రభుత్వ కాలంలో నాయకులు, అధికారులు వైసీపీ కార్యకర్తల కు చేసిన అన్యాయాలను ఈ డిజిటల్ బుక్‌లో నమోదు చేయడం ద్వారా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు న్యాయపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఇది “జగనన్న ఇచ్చిన రక్ష” అని ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి సురేష్ రెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు కులశేఖర రెడ్డి, ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి, నాయకులు సూరి, అభిషేక్ రెడ్డి, రంగారెడ్డి, దివాకర్ రెడ్డి, శెట్టిపల్లి రవి, యుగంధర్, లక్ష్మీపతి రెడ్డి, దామోదర్, రామిరెడ్డి, అశోక్, బాబు, సోము తదితర వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా బీసీ కాలనీ వాసులకు కలుషిత నీరు సరఫరా

**నీరంతా దుర్వాసన.. రంగు మారి వస్తుందంటూ కాలనీవాసులు ఆవేదన ❖ పట్టించుకునే వారు లేరని కాలనీ వాసుల ఆక్రోశం**

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు లోని బీసీ కాలనీ వాసులు గత రెండు నెలలుగా తాగునీటి కోసం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కొళాయిల ద్వారా సరఫరా చేసి నీ రు కలుషితం కావడం.. ఆపై నీరంతా రంగు మారి వస్తున్నాయని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నామని వాపోయారు. మేజర్ పంచాయతీ లోని బీసీ కాలనీ, ఇతర ప్రాంతాలకు తాగునీరు లేక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పైప్లైన్ కు లీకేజీల కారణంగా పైపుల ద్వారా సరఫరా అవుతున్న నీటిలోకి కలవడంతో నీరు కలుషితమై వస్తుందని మహిళలు వాపోయారు. ఇలా మీరు వస్తే ఎలా తాగాలి, ఎలా ఉపయోగించుకోవాలి అంటే మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు సురక్షిత నీరు అందకపోవడం, స్థానిక పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సమస్య నెలకొంటోంది. మహిళలు, పిల్లలు , ఇబ్బందులు పడుతు న్న విషయాన్ని సోమ వారం బీసీ కాలనీ వాసులంతా కలిసి డిప్యూటీ తాసిల్దార్ జగన్నాథ్ ను కలిసి విన్నవించారు. ఉమాదేవి, బీసీ కాలనీ రోజు కొళాయిల ద్వారా బురద నీరు, దుర్వాసనతో కూడిన నీరు వస్తోంది. రెండు నెలలుగా సమస్య ఇలాగే ఉంది. పిల్లలకు జ్వరాలు సైతం వస్తున్నాయి. ఈ నీటిని వడగట్టి తాగితే కూడా వాంతులు, విరోచ లు అవుతాయన్న భయాందోళన ఉంది. స్వచ్ఛమైన తాగునీరు మాటలే కానీ మాకు కలుషిత నీరు గత రెండు నెలలుగా వస్తున్న ఎవరూ పట్టించుకోలేదు. ప్రజా సంఘాల నాయకులు, అధికారులు సమస్య పట్ల స్పందించక పోవడం బాధాకరంగా ఉంది. ఇప్పటికైనా అధికారుల స్పందించి మా సమస్యను పరిష్కరించాలి.





# నేలకొరుగుతున్న చింత చెట్లు....



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చింత తోపులోని చెట్లను సోమవారం అడ్డంగా రియాల్టర్లు కోసి వేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని ఎన్ని ఆదేశాలు జారీ చేసినా అటవీశాఖ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. సర్వసాధారణంగా చింత చెట్లను కొట్టుకొని ఎందుకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇచ్చేటప్పుడు పలు నియమ నిబంధనలు పాటిస్తారు. పచ్చదనాన్ని ఇచ్చే చెట్లను కొట్టుకునేందుకు అనుమతి ఇవ్వరు. చింత మానులు కాపు లో ఉండగా అనుమతులు ఇవ్వకూడదు. అలాంటిది పచ్చని చెట్లతోపాటు చింతఫలాన్ని ఇస్తున్న చెట్లను కొట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు అనుమతులు మంజూరు చేశారో అవి శాఖ అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే మండలంలో పలుచోట్ల చింత ఫలాన్నిస్తున్న చెట్లను కొట్టుకునేందుకు పలు గ్రామాల్లో అనుమతులు ఇవ్వడం జరిగింది. ఆ చెట్లను రాత్రికి రాత్రే నరికి ఇతర ప్రాంతాలకు



ఎగుమతులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా లేపాక్షి లో కొట్టుతున్న చెట్లను ఆపాలని పలువురు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారని అందుకే తాము చింత చెట్లను తొలగిస్తున్నామని సంబంధిత వ్యాపారులు బహిరంగంగా పేర్కొంటున్నారు. ఉన్న కొద్దిపాటి చెట్లనైనా ఆపేందుకు అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పచ్చదన ప్రేమికులు పేర్కొంటున్నారు.



## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయుడు

**నంబులపూలకుంట,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రెడ్డివారిపల్లి ప్రాథమిక పాఠశాలకు 2025 డీఎస్సీ ద్వారా ఎన్నికైన శివ కుమార్ విధుల్లోకి చేరారని ఎంఈఓ గోపాల్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సంపాదిం చావని, అంతే శ్రద్ధగా పేద పిల్లలకు నాణ్య మైన విద్యను అందించి, వారి ఉజ్వల బయటకు బంగారు బాటలు వేయాలని తెలిపారు. వృత్తిలో అంకితభావంతో పనిచేసే మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి నూతన ఉపాధ్యాయుల కోసం ఎస్ టి యు రూపొందించిన బుక్లెట్ ఉపాధ్యాయుడికి ఇచ్చి సర్వీస్ లో ఏ అవసరం ఉన్న సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో శివయ్య, సందీప్, వెంకట్రామి రెడ్డి, హరి ప్రసాద్, హబీబుల్లా, రామ్మోహన్, పూర్ణానంద రెడ్డి, రమణయ్య, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ డైరీలు పంపిణీ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాపిరె డ్డిపల్లి కేజీబీవీ పాఠ శాలలో 8,9,10 వ తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం రామ చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్( ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్) తరుపున స్కూల్ డైరీలను పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, అధికారులు మాట్లా డుతూ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యములో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను కొని యాడడం జరిగింది. అలాగే ఈ డైరీలు విద్యార్థులకు అనేక రకాలుగా ఉపయోగ పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర సంక్షేమ, అభివృధి కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకట రమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి వి ఆంజనేయులు, ఎంపిడిఓ వెంకట లక్ష్మమ్మ, మండల విద్య అధికారి ఆంజనే యులు, ఇంచార్జి హెచ్ఎం రామాంజి నేయులు, కేజీబీవీ ఎస్ ఓ అనిత,టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు చల్లాపల్లి రామకృష్ణ, సంజీవ్ రెడ్డి,భానుకీర్తి స్వామి, త్రి మ్యాన్ కమిటీ సభ్యులు వడ్డీ సురేష్, బాబయ్య,మహేంద్ర, ఉపాధ్యక్షులు ఆకుల రమణ,క్లస్టర్ ఇంచార్జి మద్దిలేటి,జనసేన నాగరాజు,మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, డీలర్ బాలు,బూత్ కన్వీనర్ సుబ్బు, ప్రతాప్,నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ కుటుంబానికి ఆర్థిక సాయం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండలం లోని తుమ్మల కుంట గ్రామానికి చెందిన కార్పెంటర్ లక్షణ మూర్తి కుమారుడు పవన్ కళ్యాణ్ ఇటీవల బెంగళూరు లో గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ విషాదకర వార్త తెలుసుకున్న వెంటనే, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు టీడీ పీ యువ నాయకుడు మల్లికార్జున, వారి మిత్ర బృందంతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి మానవతా దృక్పథం తో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, మంజునాథ్ కూడా పాల్గొన్నారు.

# కల్తీ మద్యం అరికట్టి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు చేపట్టాలి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా లోని అన్ని మండల కేంద్రాల్లో మద్యం ఏరులై పారుతుంది. ముఖ్యంగా గ్రామంలో ప్రతి వీధిలో బెల్ట్ షాపులు పెట్టి యువతను మద్యానికి బానిసలు చేసే విధంగా చీప్ లిక్కర్ ను, కల్తీ మద్యం చేసి నిర్వాహకులు ప్రభుత్వ సీల్ ఏ విధంగా ఉంటుంది ఆ విధంగా తయారు చేస్తున్నారు. ములకలచెరువు, కొన్ని ప్రాంతాల్లో నకిలీ మద్యాన్ని తయారు చేసిన మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా ఎంతోమంది యువత జీవితాలు నాశనం అయిపోతున్నాయి. వీటిపై ప్రభుత్వం స్పందించి ఈ మద్యాన్ని బెల్ట్ షాపులను నియంత్రించి, ప్రభుత్వం మంచి మధ్యన్ని తయారు చేసినటువంటి దాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని లేనిపక్షంలో మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వీటిపై ఉద్యమిస్తా రని ప్రజలు ఆర్ సి పి రైతాంగం, ఎక్స్ఛేంజ్ శాఖ మొద్దు నిద్రలో ఉన్నది వీటిపై స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్లతో కూడిన అర్జీను తహసిల్దార్ శ్రీనివాస రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి పుట్టపర్తి డివిజన్ మున్నా ,ఏపీ రైతు సంఘం నాయకులు రామచంద్ర, మహిళా సంఘం నాయకులు శివమ్మ , శ్రీనివాసులు, నరసింహులు, తదితరులు ఉన్నారు.






# పాలన గాలికి వదిలేసారు..

**దొంగల చేతికి తాళాలు ఇచ్చారు....**

**తమ సమస్యలు పట్టించుకోరని ఏకంగా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనకు దిగిన శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది**

**అధికార త్రయం ఉన్న ఫలితం లేదని బహిరంగంగా వారికి సవాల్**

**వీరి స్వార్థంతో ఆసుపత్రిని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పాలనంత అయోమయంగా మారిందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడ్మినిస్ట్రేటర్ కొత్త పోస్టును క్రియేట్ చేసి ఆసుపత్రిని అంతా వలగా పెడతారంటూ ఈ ప్రభుత్వం అధికారాలను కట్టబెట్టింది. కానీ వారు చేసింది ఏమీ లేదంటూ పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. కేవలం ఆసుపత్రిలో శానిటేషన్ మరియు సెక్యూరిటీ విధానాలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ఎంవోలు అడ్మినిస్ట్రేటర్ పై ఫిర్యాదు చేసేందుకు వారు వెళ్లారు. తమకు జీతాలు రాకపోయినా మీరు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ కానీ కాంట్రాక్టర్ సిబ్బందిని బెదిరిస్తున్న వీరు అన్ని మూసుకో కూర్చున్నారని విమర్శిస్తున్నారు. వీరికి చేతకాకపోవడంతోనే తాము జిల్లా కలెక్టర్ దృష్టికి తమ సమస్యలను విన్నవించేందుకు వెళ్తున్నామని వీరు వారితో మామూలు తీసుకొని ఆసుపత్రిలో వ్యవహారం పూర్తిగా చేయి దాటిపోయిందని విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ కానీ కాంట్రాక్టర్ సిబ్బందిని బెదిరిస్తున్న వీరి చేతకానితనం నిదర్శనంగా మారిందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పరిస్థితులకు వీరే కారణమని విమర్శిస్తున్నారు. సోమవారం ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాల వద్ద గందరగోళమైన పరిస్థితి నెలకొంది. కనీస చర్యలు తీసుకోవడంలో అధికారం యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మౌర్య భరద్వాజ్ ..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గా మౌర్య భరద్వాజ్ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు ఇటీవల బదిలీపై వచ్చిన మౌర్య భరద్వాజ్ బాధ్యతలు చేపట్టారు.అంతకు ముందు కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వారి సూచనలు సలహాలు మేరకు జిల్లా అభివృద్ధికి పాటు పడతామని ఈ సందర్భంగా జేసి మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గతంలో ఇక్కడ జేసీగా పనిచేస్తున్న అభిషేక్ కుమార్ ను ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవోగా మరియు వీసి అండ్ ఎండి, ఏపీ మారిటైమ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ప్రభుత్వం బదిలీ చేయడంతో నూతన జేసీగా మౌర్య భరద్వాజ్ నేడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కర్నూలులో జరుగనున్న ప్రధానమంత్రి పర్యటనను పురస్కరించుకొని విధుల నిమిత్తం కర్నూలుకు జాయింట్ కలెక్టర్ వెళ్లారు.




# దోచిపెడుతున్నారు...

**వైద్య పరీక్షల పేరుతో ప్రజాధనం దోపిడి.....**

**ప్రతినెల ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు బిల్లులు**

**మామూళ్ల మత్తులో తూగుతున్న కొందరు అధికారులు**

**ఆసుపత్రిలో అన్ని అందుబాటులో ఉన్న సత్యం కు రెఫర్**

**బిల్లులకు మామూళ్ల ఎర...**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రైవేటు డయాగ్నస్టిక్స్ సెంటర్ కు లక్షలకు లక్షల బిల్లులను చెల్లించి ప్రజారోగ్యానికి వాడాల్సిన నిధులను సత్యం డయాగ్నస్టిక్ సెంటర్ కు ఏకంగా దోచిపెడుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలకు సంబంధించి అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం కొద్దిమంది ఉన్నతాధికారుల మామూళ్ల కోసం లక్షలకు లక్షల రూపాయలను ప్రజాధనాన్ని ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్ కు అందిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో జరగాల్సిన అనేక వైద్య పరీక్షలకు సంబంధించి అవసరం లేకపోయినా సత్యం కు రెఫర్ చేసి ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారిని కనుసన్నలలో ఈ మొత్తం వ్యవహారం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏకంగా ప్రతినెల ఐదు లక్షలకు పైబడి పది లక్షలకు లోపల బిల్లులను సంబంధిత డయాగ్నస్టిక్ సెంటర్ కు ధనాన్ని దోచిపెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో సంబంధిత




అధికారులకు పెద్ద ఎత్తున మామూలు వెళుతున్న నేపథ్యంలోనే వారు ఈ అంశాన్ని పెద్ద ఎత్తున కొనసాగిస్తూ తమ మామూళ్లను తీసుకుంటున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్ని తానై వ్యవహరిస్తున్న సదరు అధికారి ఆమెకు అండగా నిలుస్తున్న మరో అధికారి వ్యవహారం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి వ్యవహారాలలో కనీస అవగాహన లేని సదరు అధికారి మామూళ్ల మత్తులో మాత్రం తన వాటా మాత్రం తనకు అందించాల్సిందేనని పట్టుబట్టి మరి ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గతంలో ఎలాంటి సంబంధం లేకుండా ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సర్వాధికారాలు ఉన్న ఉన్నతాధికారిని సైతం పక్కనపెట్టి వీరు గుట్టుచప్పుడు కాకుండా బిల్లులను అందించారని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత ఉన్నతాధికారిని వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

**అధికంగా గైనిక్ కేసులు..** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అన్ని చికిత్సలకు సంబంధించి వైద్య పరీక్షలను చేసేందుకు అన్ని అర్హతలు ఉన్న కేవలం తమ స్వార్థం కోసం వాళ్లు అందించే మామూళ్ల కోసం బయటికి శస్త్ర చికిత్సలను రాసి మామూళ్లను వసూలు చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు. గతంలో సంబంధిత గైనిక్ అధికారులకు ఓ ఉన్నతాధికారి మూడుసార్లు వారికి నోటీసులను కూడా అందించి బయటి వ్యక్తులకు వైద్య పరీక్షలను అందించే విధానాన్ని పూర్తిగా మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కానీ ఆయన మాటను పక్కనపెట్టి తమ మామూళ్లతోనే ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తామంటూ వారి పంతాను మాత్రం మార్చుకోలేదు. దీంతో లక్షలకు లక్షలు ప్రజాధనాన్ని సంబంధిత ప్రైవేట్ డయాగ్నస్టిక సెంటర్ కు నిధులను దోచిపెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉద్యోగుల మధ్య చిచ్చు :**

సంబంధిత వైద్య పరీక్షలను చేయాల్సిన ఉద్యోగుల మధ్య లేనిపోని అవాంతరాలను సృష్టించిన సదరు ఉన్నతాధికారిని వారు సరైన విధంగా విధులు నిర్వహించకుండా వారికి గ్రూపులను తయారు చేసి ఆసుపత్రిని భ్రష్టు పట్టించడమే ప్రధాన లక్ష్యంగా ఆమె వ్యవహరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా వైద్య పరీక్షలకు సంబంధించి వందల సంఖ్యలో సంబంధిత సిబ్బంది ఉన్నప్పటికీ కేవలం వారు సదరు అధికారికి దగ్గరగా ఉండడంతో వారిని ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ ఆసుపత్రిని అభాసుపాలు చేయాలని ఇలాంటి దౌర్భాగ్యమైన పనులకు దిగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో బడా బాబుల హస్తం ఉండడంతో సంబంధిత వ్యవహారం ప సమగ్ర విచారణ చేసి నెల నెల మామూలను నొక్కుతున్న అధికారుల భరతం పట్టాలని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తోంది.

## రమానందన్ ను అభినందించిన హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ



**హిందూపురం మేజర్ న్యూస్ :** లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన లేపాక్షి దుర్గా వీరభద్ర పాపినేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ను హిందూపురం ఎం ఎల్ ఎ బాలక్రిష్ణ ప్రత్యేకంగా అభినందించారు,సోమవారం సాయంత్రం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ తీర్థ ప్రసాదాలను అందజేసి, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణను ఎమ్మెల్యే అభినందించారు. త్వరలో జరిగే లేపాక్షి ఉత్సవాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తను ఆలయ చైర్మన్ గా వచ్చినప్పటినుండి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానీ ఎం ఎల్ ఎ బాలయ్య తనను అభినందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆలయ చైర్మన్ రమానందన్ ఆనందం వ్యక్తం చేశారు.

## నందకుమార్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

### తనయుడు పేరును తల్లి అన్నదానం




**అనంతపురం, మేజర్ న్యూస్ :** గత నెల 30 తారీఖున ప్రముఖ నృత్య కళాకారిణి శ్రీ కళ నృత్య నిలయం వ్యవస్థాపకురాలు సంధ్య మూర్తి కుమారుడు నందకుమార్ మృతి చెందిన విషయం విధితమే. ఆయన జ్ఞాపకార్థం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దాదాపు 300 మందికి దాదాపు 20 రకాల పిండివంటలతో నారాయణ సేవ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు మరణం తనకు తన మిత్రులకు తీరనిలోటని తాను జీవించినందుకు ఎంతో ఆనందంగా ఆహ్లాదకరంగా ఉండేవాడని అతనికి నటుడు బాలకృష్ణ అంటే మిక్కిలి అభిమానమని ఆయనతో గడిపిన మధుర క్షణాలను జ్ఞాపకం చేసుకున్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాట్లాడుతూ నంద కుమార్ మృతి తీరని లోటుని తన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఈ దుఃఖాన్ని భరించే శక్తి వారి కుటుంబ సభ్యులకు బాబా కల్పించాలని ఆయన ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్, బాబా మల్లికార్జున ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలు పై కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయాలి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లోనూ సమా చార హక్కు చట్టం అమలు పై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టాల నాయకులు డిమాండ్ చేశారు. సమాచా ర హక్కు చట్టం ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని ఆయా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ నుండి ర్యాలీగా ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంది. అనంత రం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టం శిక్షణ ఇచ్చేందుకు ఒకరోజు పూర్తి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకో వాలని, సెక్షన్ 4 అమ్ములు, ఈ విధంగా తయారు చేయాలి, ప్రజలకు ఏ విధంగా అందుబా టులో ఉంచాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తర్వులు, సుప్రీంకోర్టు ఉత్తర్వులను సవివరంగా తెలియజ ేయాలన్నారు. సమాచార హక్కు చట్టం పై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టవర్ క్లాక్ నుండి ర్యాలీ ప్రారం భమై జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుంది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో సమాచార హక్కు చట్టం నాయకులు ఏ ఒన్నూరుప్ప, కే పి రాజు, ఎస్సీ,ఎస్టీ సంఘాల జే ఏ సీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, రాయల కొండయ్య, టీవీ రెడ్డి, బేడ బుడగ జంగం అంజి, కృష్ణారెడ్డి, టిపి రామన్న, సుగమంచి శ్రీనివాసులు, భానుజ, శంకర్ రెడ్డి, సుధాకర్, పుణ్యవతి తదితరలు పాల్గొన్నారు.

## హిందూపురం అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలోనే

### మాజీ జనరల్ సెక్రటరీ జుబేర్



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం అభివృద్ధి వై సి పి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిందని ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ మాజీ జనరల్ సెక్రటరీ జుబేర్ అన్నారు, వైసీపీ ప్రభుత్వ కాలంలో హిందూపురం నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజలకు అందుబాటులో లేకుండా సినిమా కార్యక్రమాల్లోనే బిజీగా ఉన్నారని ఆరోపించారు. హిందూపురంలో రహదారు లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, తాగునీటి లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలోనే 11 మెడికల్ కళాశాలలు మంజూరై, వాటిలో ఐదు పూర్తయ్యాయని జుబేర్ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా బాలకృష్ణ ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర సెక్రటరీగా బి.బాబు నియామకం



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణానికి చెందిన బి.బాబు, ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర సెక్రటరీగా ఎంపికయ్యారు. తన అభిమానంతోనే రాష్ట్ర సెక్రటరీ పదవికి నియమించబడటం గర్వకారణమని భావిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి పదవికి నియామకంలో సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు, అల్లు అర్జున్ అభిమాన సభ్యులకు బి.బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐసిడిఎస్ అధికారి నారాయణరెడ్డి పై సమగ్ర విచారణ జరిపించండి..



**కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న ఏఐఎస్బి, పిఎస్యు నాయకులు**

**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎసిడిఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతులయ్య, పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర సహాయకార్యదర్శి పోతలయ్య, పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశువు సంక్షేమ శాఖ లో సీనియర్ అసిస్టెంట్ గా కొన్నేళ్లుగా పాతుకుపోయిన నారాయణ రెడ్డి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ పలువురు చీదరించుకునే విదంగా చేస్తున్నారన్నారు. వన్ స్టాఫ్ సెంటర్ నియామకాల్లోను ఎక్సపీరియెన్స్ సర్టిఫికెట్ ను సృష్టించారని, నకిలీ సర్టిఫికెట్ ను సృష్టించి ఒక్కొక్కరి ద్వారా దాదాపుగా 3లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వున్నాయన్నారు. చిక్కిలు తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేసి, సొంత పరిశ్రమలో నాశిరకం చిక్కిలు తయారుచేస్తూ నాసిరకం పోషకాలు అందిస్తూ చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఐసిడిస్ శాఖలో పనిచేస్తున్న అధికారులను గుప్పెట్లో పెట్టుకొని ఎక్కడైనా చిన్న తప్పిదలు జరిగిన, వారి నుంచి భారీగా వసూలు చేస్తూ కోట్లకు పండగలేత్తరన్నారు. ఈ అవినీతి అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జగదీష్ అనిల్, పిఎస్యు నాయకులు కేశవ సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



**శ్రీ సత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తున్నా అధికారులు మాత్రం ఇసుక తరలింపులో తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని తగిన చర్యలు తీసుకుని ట్రాక్టర్ యజమానుకులకు నిలవాలని సిపిఐ నాయకులు మధు పేర్కొన్నారు. సిపిఐ నాయకుల పిలుపుమేరకు ట్రాక్టర్ యజమానులు సోమవారం ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారులు పోలీసులు ద్వారా ట్రాక్టర్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్డీవోకు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ట్రాక్టర్స్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇసుక మట్టిని ప్రభుత్వమే అందించడంతో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వడం జరిగింది. తద్వారా సొంత ఇంటి నిర్మాణం, గుడి నిర్మాణాలకు ఇసుకను తీసుకొస్తుంటే ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాల్లో తరలిస్తున్న వాటపై చర్యలు తీసుకోవాలని, మేమంతా ఇదే ప్రాంతంలో ఉన్నటువంటి భవన నిర్మాణాలకు, వారి తో పాటు భవనకార్మికులకు కూడా ఉపాధిని స్తున్నారన్నారు. కావున ట్రాక్టర్స్ కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఆదినారాయణ, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, పాల్గొన్నారు. ట్రాక్టర్ కార్మికులు రవికుమార్ రెడ్డి, చంద్రమౌళి, మహేష్, లోకేష్ నాగభూషణ నిఖిల్, తేజ, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఐసిడిఎస్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిగ్గు తేల్చలి

### ఆర్ జె డి రోహిణికి ఫిర్యాదు చేసిన సిపిఐ శాఖ



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కేంద్రమైన స్త్రీ శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాల బాగోతాన్ని నిగ్గు తేల్చాలని సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. సోమవారం విచారణలో భాగంగా ధర్మవరం ఐసిడిఎస్ కు చేరుకున్న ఆర్జెడి రోహిణి నీ కలిసి జిల్లా శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రధానంగా జిల్లాని శాసిస్తూ అవినీతి తిమింగలం గా మారిన నారాయణరెడ్డి పై సమగ్రమైన విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని వారు వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, కార్యదర్శి రవి, నాయకులు వెంకటస్వామి, నాగేంద్ర ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పోతలయ్య, తదితరులు మాట్లాడుతూ జిల్లా ఐసిడిఎస్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నారాయణరెడ్డి అవినీతి అక్రమాలకు అంతులేకుండా పోతుందని అటువంటి అవినీతిపరున్నీ ఆ శాఖ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈయన గతంలో ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించడంపై రెండుసార్లు సస్పెండ్ అయ్యారని తర్వాత గత ప్రభుత్వంలో పలుకుబడునీ ఉపయోగించి తిరిగి ఉద్యోగం లోకి చేరి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు ఒడిగడుతున్నారన్నారు. మహిళా ఉద్యోగినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఆయనకు దినచర్యగా మారిందన్నారు. ప్రభుత్వ నిధులన్నీ ఏదో ఒక రూపంలో తప్పుడు లెక్కలు చూపుతూ కోట్లకు పడగలెత్తారని వారు విమర్శించారు. పోషకాహారంలోనూ, స్టేషనరీ, హోర్డింగ్, వన్ స్టాప్ సెంటర్ నియామకాలపై భారీ ఎత్తున అవినీతి అక్రమాలలో ఆరితేరారన్నారు. మహిళా ఉద్యోగులను పట్ల అసభ్యంగా ప్రవర్తించే నారాయణరెడ్డిని ఇక ఉపేక్షించకుండా సస్పెండ్ చేసి మహిళా ఉద్యోగులు ప్రశాంతంగా ఉద్యోగ విధులు చేసుకునేలా చొరవ చూపాలని వారు ఆర్జేడీని కోరారు.

## మా భూములకు ప్రభుత్వ పథకాలు అందించండి

### తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఎస్సి రైతులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అవులన్న గ్రామానికి చెందిన ఎస్సి (మాదిగ) కులానికి చెందిన 13 మంది కి గత ప్రభుత్వం సర్వేనెంబర్ 152లో సుమారు 30 ఎకరాలు విస్తీర్ణం గల భూమిని పట్టాలని ఇవ్వడం జరిగిందని, అయితే ఈ పొలం దేవుని మాన్యంగా ఉండటం వలన ప్రభుత్వం వారు రైతులకు అందించే అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ రావడం లేద ని, ప్రభుత్వం అందించే పథకాలను అందించా లని అవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఆధ్వ ర్యంలో 13మంది ఎస్సీ రైతులు తహసిల్దార్ అని ల్ కుమార్ కు సోమవారం గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది.

## డాక్టర్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆరోగ్య సిబ్బంది




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా తమ కోరిక నెరవేర్చాలని డాక్టర్లు చేస్తున్నటు వంటి రిలే నిరాహార దీక్షలకు సంఘీభావ తెలుపుతూ వారికి మద్దతుగా సోమవారం బెలుగుప్ప స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్సి సిబ్బంది, పారామెడికల్ స్టాఫ్, నల్ల బ్యాడ్జిలు ధరించి డాక్టర్ల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మావతి, వెంకటరమణ, సరోజమ్మ విజయ్ కుమార్, రాంబాబు, సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకటప్రసాద్, మహిళా పోలీస్ ఫక్రుణ్ అంగన్వాడి టీచర్లు పాల్గొని పాఠశాల విద్యార్థినులకు బాలికల రక్షణ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ (1098), (100) డైల్ గురించి పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ

### నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు ధర్మతేజ



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సంక్రప్ప కుమారుని వివాహ వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ పాల్గొన్నారు. అనంతరం వివాహ రిసెప్షన్ ఫంక్షన్లో పాల్గొని నూతన వధూవరులను సీనియర్ టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ తరపున ఎం ఎల్ ఎ బాలయ్యకు సన్మానం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : హిందూపురం హయగ్రీవ ఏజెన్సీస్ షాపులో ఈ రోజు పద్మశ్రీ, హిందూపు రం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని హిందూపురం హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సన్మానించింది. అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటే ష్, కార్యదర్శి దాసా సందేష్, కోశాధికారి నితిన్ సభ్యులు పాల్గొన్నారు. 1000 రూపాయలకు పైగా ధర కలిగిన వస్త్రాలపై ఉన్న 12% జీఎస్టీ ని 5%కు తగ్గించినందుకు ఎం ఎల్ ఎ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు.

## రేషన్ షాపు డీలర్ పై 6 ఏ కేసు నమోదు

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాంభూది గ్రామం రేషన్ షాపు నంబర్ 1262009 డీలర్ కాంత రాజు పై విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంటు అధికారులు 6ఏ కేసు నమోదు చేసినట్లు తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. వారం రోజుల క్రితం విజిలెన్స్ ఎన్ పోర్సు మెంట్ అధికారులు ఆకస్మికంగా చౌక ధరల దుకాణాలను మండలంలో తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తొనసనపల్లి రేషన్ షాపులో స్టాక్ వివరాలను తనిఖీ చేయగా సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. పి. బ్యాడిగెరా రేషన్ షాపులో ఉండాల్సిన బియ్యం కంటే ఒక క్వింటాల్ 15 కేజీల బియ్యం తక్కువ ఉండటాన్ని అధికారులు గుర్తించారు. నరసాంభూదిలో రేషన్ షాపుకు తనిఖీకి వెళ్లగా డీలర్ కాంతరాజు దుకాణానికి తాళం వేసి అందుబాటులో లేకుండా వెళ్ళిపోయారు. దీంతో విజిలెన్స్ అధికారులు అగళి లోని రెవెన్యూ అధికారులకు నరసాంభోధి రేషన్ షాపుకు మరుసటి రోజు వెళ్లి తనిఖీ చేసి స్టాక్ వివరాలను తమకు పంపాలని ఆదేశించారు. ఈ క్రమంలో సి ఎస్ డి టి భాగ్యలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సూర్యప్రకాశులు వెళ్లి నరసాంభూది షాపును తనిఖీ చేయగా ఉండాల్సిన బియ్యం స్టాకు కన్న 15 క్వింటాళ్లు 27 కేజీలు బఫర్ ఉన్నట్లు, అదేవి ధంగా రాగి క్వింటాల్ 15 కేజీలు బఫర్ ఉన్నట్లు అగళి రెవెన్యూ అధికారులు గుర్తించా రు. ఈ మేరకు తనికి నివేదికలను తదుపరి చర్య నిమిత్తం రెవిన్యూ డెవలప్ మెంట్ ఆఫీసర్ కు పంపినట్లు తహసిల్దార్ తెలిపారు. వచ్చేనెల వీఆర్వో సూర్యప్రకాష్ ఇన్చార్జిగ ఉంటూ రేషన్ లబ్ధిదారులకు రేషన్ సరుకులను నరసాంభూది గ్రామంలో పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు.

## పంచాయతీలో గ్రామ కంఠం, దేవాదాయ ధర్మ దయా శాఖ భూములు ఆక్రమణల పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

### సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున





బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండలంలో రెవిన్యూ సమస్యల పై ప్రజలు, రైతులు తహసీల్దార్ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసిన సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున సంతేకొండాపురం పంచాయతీ పరిధిలోని కోనాపురం, సుగేపల్లి, కొండాపురం గ్రామాలలో ప్రభుత్వం అధీనంలోని గ్రామ కంఠం, దేవాదాయ దర్మదాయ శాఖకు మరియు స్మశాన వాటికలా స్థలాలు సుమారుగా 15 పైగా ఎకరాల భూములను కొంతమంది భూస్వాములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. ఈ సమస్యపై తహసీల్దార్ సుమతికి గత రెవిన్యూ సధస్సు గ్రామ సభలో స్థానిక సర్పంచ్ మల్లెల వనిత పిర్యాదు చేశారు. 8నెలలు గడిచిన తహసీల్దార్ ఇంత వరకు ఏ మాత్రం స్పందించకుండా, నిర్లక్ష్యంగా వవరించారు. అనేక సార్లు ఆఫీస్ కు వెళ్లి తహసీల్దార్ ని అడిగిన ఏమాత్రం పట్టించుకోలేదు. అందువల్ల తహసీల్దార్ వైఖరి పై విచారణ జరిపించి చట్ట పరంగా తగు చర్యలు తీసుకొని ఆక్రమించుకొన్నా భూములుకు విముక్తి కల్పించాలని కోరుతూ అనంతపురం జిల్లా కలెక్టర్ కి సర్పంచ్ వనిత మల్లికార్జున సోమవారం ఫిర్యాదు చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

### ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ కమిషనర్ కు సమ్మె చేస్తున్నట్లు నోటీస్ వినతిని ఏఐటియుసి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాల కార్మికుల సమస్యలను గత రెండు సంవత్సరాలు నుండి పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నందుకు ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాన్ని చేపట్టి చివరిగా నవంబర్ మూడవ తేదీ నుండి సమ్మె చేపట్టనున్నట్లు ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికుల మరియు కంప్యూటర్ సిబ్బంది ఇతర కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు, అక్టోబర్ 22 మున్సిపల్ కార్యాలయాలు ఎదుట ధర్నా కార్యక్రమాలు, 25వ తేదీన బైక్ ర్యాలీలో, 27వ ఆర్డీ కార్యాలయాలు ముట్టడి, 29, 30వ తేదీలలో సిడిఎం మంగళగిరి కార్యాలయం ముందు దీక్షలు నిర్వహించి నవంబర్ 3 నుండి విధులు బహిష్కరించి సమ్మె కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి డి.బాబు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చౌలురు రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు లింగారెడ్డి, తాలుకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సిద్ధగిరి సురేష్ అధ్యక్షులు ముత్యాలప్ప మున్సిపల్ ఇంజనీరింగ్ ఉపాధ్యక్షుడు రంజాని, సహాయ కార్యదర్శి నరేష్, మున్సిపల్ యూనియన్ పారిశుధ్య విభాగపు నాయకులు బాలాజీ, సంజీవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం లో నేతన్న భరోసా, ఉచిత విద్యుత్ అమలు కోరుతూ వినతిపత్రం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : హిందూపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా పథకం, చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వ హామీని సత్వరమే అమలు చేయాలని చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు గత మార్చి నెలలో క్యాబినెట్ ఆమోదం ఇచ్చి జి.ఓ. విడుదల చేసినప్పటికీ, ఇంకా అమలుకు నోచుకోలేదని వారు తెలిపారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.25,000 అందించే నేతన్న భరోసా పథకం కూడా తక్షణమే అమలులోకి రావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చేనేత ఐక్యవేదిక ప్రతినిధులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే సంబంధిత మంత్రిని వీలైనంత త్వరగా సంప్రదించి, చేనేతలకు ఇచ్చిన హామీ నెరవేరేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు హాజరయ్యారు. చేనేత ఐక్యవేదిక సభ్యులు దేవరాజు, బాబు, సుభద్రభాయ్, అశ్వత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కోనాపురం గ్రామంలో ఆర్డిటి స్కూల్ ప్రారంభం




బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశీస్సులతో కోనాపురం గ్రామంలో సోమవారం ఆర్డిటి స్కూల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మొదటగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత పాఠశాలను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పెద్దలు డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఆర్ డి సుబ్బారావు, ఏ టి యల్ సుశీలమ్మ, రామకృష్ణ, శివరామకృష్ణసి బి టిలు జై రాములు, నాగరాజు, వన్నూరు స్వామి, మల్లికార్జున, శెట్టూరు సి బి టి పొన్నూరు స్వామి, మెంబర్లు తదితరులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమం దిగ్విజయముగా చేసుకున్నారు.

## ఆసుపత్రిలో చేరిన వర్షపు నీరు..

### అవస్థలు పడుతున్న రోగులు



**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చిన్నపాటి వర్షానికి ఎం ఎం మరియు ఎఫ్ఎం వార్డులు పూర్తిగా వర్షపు నీటితో ఇబ్బందికరంగా మారాయి. తమకు మాత్రం ప్రత్యేకమైన ఏసీ గదులను ఏర్పాటు చేసుకొని వాటిని వదలకుండా ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో కనీసం తెలుసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో వారు ఉన్నారు. చిన్నపాటి వర్షానికే ఆయా వార్డులలో పెద్ద ఎత్తున వర్షం నీరు చేరిన రోగులు అవస్థలు పడుతున్న వీరు మాత్రం ఏమీ పట్టించుకోకుండా నిద్రావస్థలో ఉన్నారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న అనేక సమస్యలపై కనీసం స్పందించకపోవడంతో రోజురోజుకు పరిస్థితి మరింతగా దిగజారి పోతోంది.

## వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

### జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు జి సురేష్ కుమార్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నందు వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు జి సురేష్ కుమార్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలియజేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడినటువంటి కొత్త జిల్లాలలో వినియోగదారుల సంఘాల విజ్ఞప్తి పేరుకు ప్రతి జిల్లా కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలు ఉన్నందున శ్రీ సత్యసాయి జిల్లా నూతనంగా ఏర్పడినందున జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు. అంతేకాక వినియోగదారుల వ్యవహారాల కోసం ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం ఉన్నటువంటి అధికారులు కేవలం సివిల్ సప్లై అండ్ కన్స్యూమర్ అఫైర్స్ పర్యవేక్షించవలసి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం కేవలం సివిల్ సప్లైస్ వరకే పరిమితం అవుతున్నారని అందువల్ల వినియోగదారుల వ్యవహారాల కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా వినియోగదారుల సంఘాల సభ్యులందరూ కలిసి తీర్మానం చేయడం జరిగిందని ప్రతినెల చివరి శనివారం జిల్లా సమావేశం జరుపుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో వినియోగదారుల సమాచార కేంద్రం మరియు విజిలెన్స్ కమిటీలు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీలు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి ,నారాయణమ్మ , గోరంట్ల చలపతి, లక్ష్మీనారాయణ రెడ్డి, తాడిమర్రి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని పెంపొందించుకోవాలి



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్:** ప్రస్తుత దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని పెంపొందించుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ధర్మవరం మండలంలోని ముచ్చురామి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతతను పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భావాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆంజనేయస్వామి ప్రసాదాన్ని ఆశీర్వాదాన్ని స్వీకరించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం ను సన్మానించిన తెదేపా నాయకులు

**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఇటీవలే పట్టణ సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం ను సోమవారం తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు సీఐ సుబ్రహ్మణ్యానికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వ క్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు, తెదేపా సీనియర్ నాయకులు కిష్టప్ప, వెంకటాద్రి, రవీందర్ రెడ్డి, మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుక్కచెర్ల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**రాప్తాడు మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి , మండల కన్వీనర్ పంపుకొండప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుక్కచెర్ల గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో తెదేపా నాయకులు 16 లక్షలతో నిర్మించే సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా తెదేపా నాయకులు ధర్మవరపు మురళి , మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో చూసిన సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెదేపా కూటమి ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు . గత ప్రభుత్వంలో హంగు ఆర్భాటాలతో నాయకులు పబ్బం గడపాలని ఏ ఒక్క గ్రామంలో కూడా అభివృద్ధి పనులు జరగలేదని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి , ప్రేమ్ కుమార్ , తెదేపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , సోమర నారాయణస్వామి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూపురంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం



**హిందూపురం మేజర్ న్యూస్ :** హిందూపురం ఇందిరా పార్కులో మంగళవారం ఉదయం 10:30కు తెలుగు నాడు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరుగనుంది. సమస్యలు, సౌకర్యాలు మొదటి వార్షికోత్సవంపై చర్చించేందుకు అధ్యక్షుడు అంజనేయరెడ్డి సభ్యులందరినీ హాజరుకావాలని కోరారు.

## ఘనంగా ముంటిమడుగు కేశవరెడ్డి జన్మదిన వేడుకలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి జన్మదిన సందర్భంగా గార్లదిన్నె మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి గవర్నమెంట్ హాస్పిటల్ నందు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, మండల కన్వీనర్ పాండు, గేట్ కృష్ణారెడ్డి బాలకృష్ణ గుర్రం ఆదినారాయణ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



## తగ్గిన జీఎస్టీతో ప్రజల జీవనం మెరుగు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కేంద్రప్రభుత్వం తగ్గించిన సూపర్ జీఎస్టీ తో ప్రజల జీవన విధానం మెరుగు పడుతుందని కార్మిక శాఖ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. "సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్" పై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయం నుండి ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్, ఆటో ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పాత బస్టాండ్, వినాయక కూడలి మీదుగా తేరు బజారు వరకు, అక్కడి నుండి తిరిగి లక్ష్మీ బజార్ లోని పెట్రోల్ బంకు వరకు సాగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని ప్రజలకు ఏటా రెండు లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతుందని తెలిపారు. జీఎస్టీ వల్ల కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 16వ తేదీన జరిగే సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడి హాజరవుతున్నారని తెలిపారు. కావున తగ్గిన జీఎస్టీపై కార్మిక సంఘాల తోపాటు దుకాణాదారులు కూడా. ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, కార్మిక సంఘాల సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## హిందూపురంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భారీ ర్యాలీ




**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో సోమవారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భారీ ర్యాలీలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రధాన ఆకర్షణగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో కమర్షియల్ టాక్స్ జిల్లా అధికారి హేమ, హిందూపురం సిటిఓ కృష్ణవేణి తదితర అధికారులు పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మెయిన్ బజారుపైగా ఎన్టీఆర్ కూడలి వరకు ఉత్సాహంగా కొనసాగింది. ర్యాలీ అంతటా "కూటమి ప్రభుత్వం జిందాబాద్", "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" , జై బాలయ్య అంటూ నినాదాలు మార్మోగాయి. ప్రజలతో పాటు వ్యాపారులు, విద్యార్థులు, పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ మధ్యలో ఎమ్మెల్యే బాలకృష్ణ పలు దుకాణాలను సందర్శించి, జీఎస్టీ తగ్గింపు వల్ల వస్తువుల ధరల్లో వచ్చిన తేడాలు, వ్యాపారులు, ప్రజలకు కలుగుతున్న లాభాలను వివరంగా ఆరా తీశారు. ముఖ్యంగా ఒక ఔషధ దుకాణం వద్ద ఎన్ని శాతం జీఎస్టీ తగ్గించారో తెలుసుకున్నారు. వ్యాపారులు కొత్త రేట్లతో ప్రజలకు వాస్తవంగా లాభం చేకూరుతోందని వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు %-% "ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జీఎస్టీని గణనీయంగా తగ్గించింది. దీంతో వస్తువుల ధరలు తగ్గి ప్రజలు పండుగ చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం భారాన్ని భరిస్తోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు, విద్యార్థులు మరియు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో హిందూపురం పట్టణం ఉత్సవ వాతావరణంలో నిండిపోయింది. వీటితో పాటు హిందూపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎం ఎల్ ఎ బాలక్రిష్ణ పాల్గొన్నారు

## విలేకరుల పట్ల అనుచిత వ్యాఖ్యలను ఖండించిన దీపిక



**హిందూపురం మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండలంలో విలేకరుల పట్ల మండల ఇన్‌ఛార్జి, ఎంపీడీఓ రమణమూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టి.ఎన్. దీపిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా మీడియాతో మాట్లాడిన ఆమె, బాధ్యతాయుతమైన అధికారిగా ఉండాల్సిన ఎంపీడీఓ అలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.దీపిక మాట్లాడుతూ, "మూడు రోజులు గడిచినా ఆ అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నిరాశ కలిగిస్తోంది" అని పేర్కొన్నారు. ఈ ఘటనపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పూర్తిగా మౌనం వహించడం పట్ల ఆమె విమర్శలు గుప్పించారు. "చిలమత్తూరు విలేకరులు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చినా చర్యలు లేకుండా ఉందని... సొంత కార్యకర్తలు తప్ప ఇతరుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని తెలుస్తోంది" అని "విలేకరులను అవమానించిన ఎంపీడీఓపై వెంటనే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నాను. లేకపోతే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం" అని ఆమె హెచ్చరించారు.

## అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** అప్పులు భరించలేక రైతు ఉరేసుకుని చనిపోయిన సంఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మండల పరిధిలోని వడ్డేపల్లికి చెందిన పసుపుల సోమశేఖర్ (26) సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వలి భాష తెలిపారు. ఎస్సై మృతుడికి భార్య శ్యామల, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం గా ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అప్పులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉరివేసుకొని మరణించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. శవ పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలియజేశారు. ఎస్ ఐ వెంట ఏఎస్ఐ కిషోర్ రెడ్డి, హెూంగార్డు కానిస్టేబుల్ విమల తదితరులు పాల్గొన్నారు .

## బాలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలన్న ఫ్యాన్స్

**చిరునవ్వుతో ముందుకు కదిలిన బాలయ్య**



**హిందూపురం మేజర్ న్యూస్:** హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని నంబూరి సతీష్, బాలయ్య అభిమానులు, టీడీపీ కార్యకర్తలు హిందూపురంలో ప్లకార్డులు పట్టుకొని, రోడ్డుపై నినాదాలతో ఆందోళన చేపట్టారు. "బాలయ్య బాబుకు మంత్రి పదవి తీసుకోవాలి", "మా కోరిక మేరకు బాలయ్య మంత్రి అవ్వాలి" అంటూ నినాదాలు చేశారు. ఇది సోషల్ మీడియాలో కూడా వైరల్ అయింది. కాన్వాయ్‌ను అడ్డుకున్న అభిమానులు బాలయ్యను ఆలోచించమని కోరుతూ పెద్ద సంఖ్యలో రోడ్డు పై, పాఠశాల వద్ద కూడా బ్యానర్లు, ఫ్లెక్సీలు పెట్టి డిమాండ్లు చేయడం జరిగింది.అభిమానులు ముఖ్యంగా హిందూపురం నియోజకవర్గంలో బాలయ్యకు మంత్రి పదవి అవసరమని, ఆయనకు అన్ని అర్హతలున్నాయన్నారు. గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన బాలయ్యకు పదవి ఇవ్వకపోవడం పై తీవ్ర అసంతృప్తి కూడా వ్యక్తం చేశారు.ఫ్యాన్స్ ఆందోళనల వీడియోలు, సోషల్ మీడియా పోస్టులు, సమావేశాలు కూడా ఈ డిమాండ్ పెంపొందించడంలో కీలక పాత్ర వహించాయి.దానికి ఎం ఎల్ ఎ బాలయ్య కూడా అభిమానుల నిరసన తో నవ్వుతూ స్పందించినట్లు తెలుస్తోంది






## తేజశ్వినికి ఘన స్వాగతం

**రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నిక**

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె తేజశ్విని రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికై జిల్లా సభ్యుల అభినందనలు అందుకున్నారు.ఆదివారం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ సమావేశంలో తేజశ్వినిని అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం అనంతపురం ఉమ్మడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీకృష్ణ, కార్యదర్శి శివకుమార్, నళినిలు కలిసి తేజశ్వినికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె అభినందనలు స్వీకరించి మాట్లాడుతూ, ప్రాచీన క్రీడ అయిన ఆర్చరీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తేజశ్విని హామీ ఇచ్చారు. ఆమె రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వటం తో శ్రీ సత్యసాయి జిల్లా ఆర్చరీ కోచ్ జనార్దన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు లేవు.. ఉపాధి లేదు

**కూటమి ప్రభుత్వంలో విశాఖలో 87 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు**

**సహకార సొసైటీ ద్వారా రైతులకు ఆర్థిక లబ్ది చేకూర్చండి**

**తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**

**కొత్తచెరువు , మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఉద్యోగాలు కానీ ఉపాధి కానీ లేకుండా పోయాయని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,జనసేన నాయకులు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,కాళహస్తి దేవస్థానం పాలకవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ ,మండల కన్వీనర్లు రామకృష్ణ, రాష్ట్ర డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిని ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కార్మికులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. కనీసం పరిశ్రమలు ఈ రాష్ట్రానికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ద్వారా 15 వేలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు అంతేకాకుండా విశాఖపట్నంలో 87 వేల 500 కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం భవిష్యత్తులో పరిశ్రమల హబ్ గా మారడం ఖాయం అన్నారు. అదేవిధంగా సహకార సొసైటీల ద్వారా రైతులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే విధంగా పాలకవర్గ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. తలమర్ల తో అనుబంధం ఉందని మా తాత అవ్వ గారి స్వగ్రామం కావడం వల్ల ఎన్నోసార్లు గ్రామానికి వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు అందుకే ఈ గ్రామం అంటే తనకి ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే తగిన గుర్తింపుని ఇస్తామని అందుకు ఈ పదవులు పొందిన వారే నిదర్శనం అన్నారు. రాష్ట్రానికి ముగ్గురు త్రిమూర్తులు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు సమాన స్థాయిలో అందజేస్తోందని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 95% అమలు చేశామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతినెల ఒక కొత్త పథకాన్ని అమలు చేయడం వల్ల రాష్ట్ర ప్రజలకు పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు సామాజిక పెన్షన్లను రెట్టింపు పెంచి సుమారు 65 లక్షల కుటుంబాలకు రూ.4400 కోట్లు నిధులు అందజేస్తోందనీ అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా చదివే ప్రతి విద్యార్థికి ఏటా రూ.13000 తల్లి ఖాతాలో జమ చేసి రాష్ట్రంలో రూ.8700 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులను కృష్ణాజిల్లాలతో నింపి తీరుతామని హామీ ఇచ్చారు. రైతులు కష్టపడి పంటలు సాగు చేసుకుని సిరిసంపదలతో ఆనందంగా కుటుంబాన్ని పోషించుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పల్లె కుటుంబం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ తగ్గింపు వల్ల అన్ని వస్తువులపై ధరలు మరింత తగ్గి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూర్తోందని తెలిపారు. జీఎస్టీ తగ్గడం వల్ల రాష్ట్రానికి సుమారు 8700 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని కోరారు. అంతేకాకుండా విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకునేందుకు ప్రతి ఇంటిపైన సూర్య ఘర్ సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేసుకుంటే స్వయంగా రైతులే విద్యుత్ ఉత్పత్తి చేసుకొని ఇతరులకు విక్రయం చేసుకోవచ్చని సూచించారు. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు నరసింహులు,జయ చంద్ర చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం చేసిన సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి డైరెక్టర్లు నరసింహులు , పల్లి జయచంద్రను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి వారికి పుష్ప గుచ్చం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్



పత్తి చంద్రశేఖర్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు ,లక్ష్మీనారాయణ లు ప్రసంగించారు. అంతకుముందు తలమర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సందర్శించారు. అక్కడున్న విద్యార్థులతో ఉపాధ్యాయులతో స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులు కోరడంతో తప్పకుండా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి:** వైద్యానికి లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్న పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందించిన ఆర్థిక చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు అందజేశారు. తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా నియోజవర్గం పుట్టపర్తి మండలం బడే తండాకి చెందిన మంగావత్ వెంకటేష్ నాయక్ కుమార్తె పవిత్రబాయి వైద్య చికిత్స నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ 1లక్ష 50వేలు చెక్ అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఏనుగులపల్లికి చెందిన జనార్ధనకు 20000 ఆమడగూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన చందనకు రూ. 1,56, 520 రూపాయలను ఆర్థిక చెక్కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ ముమ్మినేని వెంకట రాముడు సర్పంచ్ నాగరత్నమ్మ కమ్మన్న కూటమి పార్టీల నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ సామకోటి ఆదినారాయణ నాగేంద్రప్రసాద్, శంకరప్ప గుత్తి బావయ్య ,వెంకట రెడ్డి ,కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణకు ఘన సన్మానం





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ బజార్ నందు గల రాందేవ్ బ్యాంగల్స్ షాపు యాజమాన్యం అర్జున్, విజయ్ బ్రదర్స్ వారు ఎమ్మెల్యే బాలకృష్ణ ను రాందేవ్ బ్యాంగల్స్ షాపు లోకి ఆహ్వానించి పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి పూల గజమాలతో దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ షాపు నందు దీపారాధన చేసి షాపు యాజమాన్యంకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రఘు, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, అర్జున్, విజయ్, మంగీలాల, హిమ్మత్ సింగ్, జై సింగ్, షేర్ సింగ్, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల అవినీతి నిర్మూలనకే ఆర్టిఐ చట్టం

### ఆవిర్భావ దినోత్సవంలో సిపిఐ నేత గోపాల్





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ రంగ సంస్థల్లో పారదర్శక అవినీతి నిర్మూలించేందుకు ఆర్టిఐ ఆర్టిఐ ఏర్పడి ందని సీపీఐ నేత గోపాల్ తెలిపా రు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో కుందుర్పి మండల ఆర్టిఐ అధ్యక్షులు జాకీ అధ్యక్షతన ఆచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనం గా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కమ్యూనిస్టు పార్టీ కళ్యాణ దుర్గం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోపాల్, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు అరికట్టేందుకు పక్షాల ఆలోచనలతో వామపక్షాల ప్రొద్భుగులంతో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఆర్టిఐ చట్టాన్ని రూపొందించింది అన్నారు. అనేక కార్యాలయాల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారుల అడ్డుకట్ట వేసేందుకు ఏర్పడిన ఆర్టిఐ ఖచ్చితమైన సమాచారాన్ని అందించడంలో అధికారులు సహకరించడం లేదన్నారు. కొన్ని కార్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలంటూ అధికారుల దగ్గరికి వచ్చే ప్రజల పట్ల చాలామంది కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యపు సమాధానంతో వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సమంజసం కాదన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రజలతో నిర్లక్ష్యంగా ప్రవర్తించే అధికారులపై సమాచార హక్కు చట్టం కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడా ఇంటి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ స్వామికి అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బికె గోపాల్, ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ రంగస్వామి ఈరన్న, కోదండ, అధ్యక్షులు శ్రీనివాసులు సహాయ కార్యదర్శులు బిసలప్ప, ప్రకాష్ సలహాదారులు రామకృష్ణ, కవిత, కోశాధికారి గోవిందరాజులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వైద్య వృత్తిని దూరం చేస్తున్న చంద్రబాబు

## రచ్చబండలో టిడిపిపై విరుచుకుపడ్డ మాజీ ఎంపీ తలారి రంగయ్య






**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు వైద్యవృత్తిని దూరం చేయాలన్న చంద్రబాబుకుట్రలను తిప్పికొడదామని వైసిపి నేత మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మార్కెట్లో వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం వైద్యకళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబం డ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త అనంతపురం పార్లమెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య మాట్లాడుతూ పేదప్రజల నాడి తెలిసిన వ్యక్తిగా పేద విద్యార్థులకు సైతం వైద్య వృత్తిని అందించాలన్న మహోన్నత సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుడితే, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవిద్యార్థులకు వైద్య వృత్తిని దూరం చేయాలన్న కుట్రచేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడమే లక్ష్యంగా పిపిపి విధానాన్ని తీసుకురావడం పేద విద్యార్థులకు వైద్యవృత్తిని అందని ద్రాక్షగా చేయటమే లక్ష్యం అన్నారు. బడుగు, బలహీనవర్గాల కూటమి ప్రభుత్వం అనే చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీన పేద విద్యార్థు లను ఎంబిబిఎస్ చదువుకు దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగా వైద్య కళాశాలల్లో ప్రైవేట్ చేయాలన్న ఆలోచన రావటం ఏమిటని నిలదీశారు. చంద్రబాబు వెంటనే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకొని మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు వైద్య కళాశాల విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రతిపక్ష పార్టీగా పెద్ద ఉద్యమాన్ని తీసుకుని వస్తామన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాలలో భాగంగా కోటి సంతకాల పుస్తకంలో అనేకమంది మహిళలు ప్రజలు, ఉద్యోగుల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్, (లాయర్) హనుమంత రెడ్డి, స్థానిక సర్పంచ్, మారుతీశ్వరి రామ్మూర్తి, ఎంపీపీ కమల నాగరాజు, సర్పంచులు, మసాలాజగన్, మహదేవమ్మ, హసీనాబీ అతావుల్లా, ప్రభాకర్, గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు, డాక్టర్ ఈరన్న, బసవరాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, వన్నూర్ రెడ్డి, రాష్ట్రావాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, పాల క్షి, మాజీమండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ జడ్పీటీసీ రాజగోపాల్, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు నరేష్, హనుమంతు, తాలూకా నాయకులు శ్రీనివాసులు, తిప్పేస్వామి, నాగలక్ష్మి, మర్రిస్వామి, బాబు, ఈ రాము సోమశేఖర్, ఉపాధ్యక్షులు, బొమ్మలింగ, అనేక మంది వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్పి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భూమా నాగరాగిణిని అందరూ వద్దన్నారు కానీ నాకు నమ్మకం ఉంది

- యంగ్ ఎనర్జిటిక్ ఉమెన్ సాధించే సత్తా ఆమెకు ఉంది
- మహిళల పై నాకు ఎంతో నమ్మకం ఏ పనినైనా శ్రద్ధగా చేస్తారు.
- జేసీ ప్రభాకర్ రెడ్డి
- ఆట్టహాసంగా సాగిన మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.
- మార్కెట్ యార్డ్ వరకు ద్విచక్ర వాహనాలు, కార్లతో భారీ ర్యాలీ
- మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమా నాగరాగిణి, వైస్ చైర్మన్ గా పరిమి శ్రీహరి ప్రమాణ స్వీకారం
- 15 మందితో కలిసి ప్రమాణ స్వీకారం చేయించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి





**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో అట్టహాసంగా మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకా రం అట్టహాసంగా సాగింది. అశోక్ పిల్లర్ సర్కిల్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు ద్విచక్ర వాహనాలు కార్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ప్రమా ణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంత రం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తాడిపత్రికి చెందిన భూమా నాగరాగిణి, వైస్ చైర్మన్ గా యాడికి కి చెందిన పరిమి శ్రీహరితో పాటు మరో 13మందితో మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేయిం చారు. మాపై నమ్మకం నుంచి పదవి బాధ్యతలు అప్పగించిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా యంగ్ ఎనర్జిటిక్ ఉమెన్ ఏమైనా సాధించే సత్తా ఆమెకు ఉందన్నారు. కానీ మార్కెట్ యార్డును నెంబర్ వన్ చేసి తీరుతానన్నారు. ఇది కేవలం పదవి అనుకోకుండా బాధ్యతగా చేయాలని మీకు తోడుగా నేను ఉంటానని నూతన కమిటీకి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సూచించారు. అనంతరం నూతన కమిటీకి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రమాణస్వీకారానికి నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నేతలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొడవలకు దూరంగా ఉండండి



రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు

**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ గొడవలకు దూరంగా ఉండాలని, అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా ఉండాలని రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులు ప్రజలకు తెలియజేశారు. .సోమవారం ,మండల పరిధిలోని ముచ్చురామి గ్రామంలో గ్రామ ప్రజలతో సీ ఐ ప్రభాకర్ గౌడ్ తో కలసి మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భ గా ఎస్ ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పేకాట రాయుళ్ళ అరెస్ట్ :** మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురు పేకాట రాయళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4900/- స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం చేపడుతున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రాప్తాడు, ఉరవకొండ నియోజకవర్గల పరిశీలకులు కొనుదుల రమేష్ రెడ్డి పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గం లోని చియ్యేడు, పూలకుంట గ్రామాలలో సోమవారం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి సంతకాలు సేకరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ప్రజల నుండి మద్దతు కూడగట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఏరులై పారుతున్న “నారావారి” నకిలీ మద్యం!?

**కల్తీ మద్యం సేవించి ప్రాణాలు పోతున్న పట్టించుకోరా**

**నకిలీ ప్రభుత్వంలో నకిలీ మద్యం హల్చల్**

**ఏ షాపులో వెతికిన ఇట్టే బయట పడాల్సిందే**

**సొంత లాభం కొంత మానుకో బాబు, ప్రజలకు మంచి చేయండి**

**అమాయకుల ప్రాణాలు పోతుంటే విడ్డూరం చూస్తున్నావా చంద్రబాబు**

**నకిలీ మద్యం తయారిపై వైఎస్సార్సీపీ నేతల ధర్న**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేత**

**౨-:మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్**

శింగణమల పిసి ఇంచార్జ్,మేజర్ న్యూస్: నకిలీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్.మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో డా. సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నకిలీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి నాయకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐ సునీత రాణికి వినతిపత్రం అందజేశారు . డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. నకిలీ మద్యం తయారీ వల్ల సామాన్య ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కూటమి నాయకులే అక్రమ మద్యం తయారీలో పాలుపంచుకుంటున్నారని, దానిని దాచిపెట్టడానికి డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. “ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. పద్ధతిగా వ్యవస్థీకృతంగా మాఫియా నడుపుతోంది. ఆ మాఫియాలో ఉన్న వారంతా టీడీపీ నాయకులే,” అని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, గత ప్రభుత్వ మద్యం విధానాలన్నింటినీ రద్దు చేసి మద్యం షాపులన్నింటినీ తన మాఫియాకు అప్పగించారని ఆయన తెలిపారు. షాపులన్నింటినీ తమ ముఠాలకు ఇచ్చి, పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇచ్చారు. చివరకు బెల్టు షాపులనూ మద్యం మాఫియా చేతుల్లో పెట్టారు. అంటే నకిలీ మద్యం వాళ్లే తయారు చేసి, తమ షాపుల ద్వారా అమ్మిస్తున్నారు. ఇదే ఇప్పుడూ స్పష్టంగా కనిపిస్తోంది, అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత..

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఇందులో భాగంగా వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ , బిటెక్ ఉన్నత చదువు చదువుకొనే ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు 2 లాప్ టాప్ లు, 10 మంది బధిరులకు 10 టచ్ ఫోన్ లు, ఒక దివ్యాంగురాలికి వీల్ చైర్ లను కలెక్టరు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పరికరాలను ఉపయోగించుకొని వారు మరింత ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ, విభిన్న పతిభావంతులు, వయోవృదుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు, జిలామేనేజరు జి.అర్చన పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం...

**కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైసిపి సమన్వయకర్త శైలజానాథ్**



శింగనమల, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్సార్సీపీ చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. శింగనమల మండల పరిధిలోని ఉల్లికల్లు,ఉల్లికంటిపల్లి, కొరివిపల్లి, అలంకరాయణపేట, జులాకాలువ, జలాలపురం గ్రామాల్లో వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వకూడదని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా వైద్యాన్ని ప్రైవేటీకరించే విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ పిలుపు మేరకు కోటి సంతకాల ఉద్యమాన్ని విజయవంతం చేయడం మనందరి బాధ్యత అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజా వైద్యానికి చేసిన సేవలు ప్రజల్లో విశేష ఆదరణ పొందడంతో, తన ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు చంద్రబాబు నాయుడు 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే యత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటుతో పార్టీ క్రమబద్ధంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పూల ప్రసాద్ ,సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, నాయకులు వంశీ గోకుబ్ రెడ్డి,పరంధామ రెడ్డి,భాస్కర్ రెడ్డి,వెంకట నారాయణ,దాసరి వెంకట రమణ,శ్రీకాంత్ రెడ్డి,జెల్లి గోపీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేశఖండనకి హాజరైన వాల్మీకి సేవాదళ్ సంగం పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తాడపత్రి నియోజకవర్గం తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద జేసీ కుటుంబం ముఖ్య అనుచరుడు దాసరి కిరణ్ కుమార్తె కేశఖండన కార్యక్రమం భక్తి వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య, రైతు సంఘం నాయకుడు పుష్ప నారాయణ రెడ్డి, వాల్మీకి సేవాదళ్ తాడిపత్రి సహాయ కార్యదర్శి బోడైపల్లి ఆది, ఎస్సీ ఎస్టీ నాయకుడు గంగరాజు,ఎంపీటీసీ యాడికి రంగయ్య,శివాలయం కమిటీ సభ్యుడు రఘు, శివాలయం చైర్మన్ చందు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వాల్మీకి సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు భక్తిశ్రద్ధలతో జై వాల్మీకి సేవాదళ్.. జై జై వాల్మీకి సేవలు అంటూ నినాదాలు చేశారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన షేక్ రోషన్





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యాంటీ కరెప్షన్ క్రైం అండ్ హ్యూమన్ ప్రొటెక్షన్ (ఏసీపీ అండ్ హెచ్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ రోషన్ రబ్తాజ్ సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్‌తోపాటు విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏసీబీ సీఐ హమీద్ ఖాన్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఏసీపీ అండ్ హెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులుగా రోషన్ ఇటీవల ఎంపికైన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో కలెక్టర్, ఎస్పీ, ఏసీబీ సీఐ, ట్రాన్స్‌కో ఎస్ఈలను కలిసి.. యాంటీ కరెప్షన్ గురించి పలు అంశాలు చర్చించారు. అలాగే రేపటి తరం కోసం అవినీతి రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యాలయాల్లో ఏదైనా పని నిమిత్తం అధికారుల నుంచి కానీ, వారి సిబ్బంది నుంచి కానీ ఇబ్బందులకు గురవుతుంటే తమను సంప్రదించాలని (8019944582) ఆయన కోరారు.

# మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన పరిటాల శ్రీరామ్

**- విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ**

**- ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గ సమస్యలపై చర్చించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర, పరిటాల శ్రీరామ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రని కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మంత్రితో శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇరువురు నేతలు పలు అంశాల గురించి చర్చించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత మంత్రి కుటుంబసభ్యులు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 104 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, రామచంద్రారెడ్డి,సుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

### - మాజీ మంత్రి సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం మండలం చెదల్ల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త వన్నూరప్పును... అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులు మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్‌ను సోమవారం కలిశారు. తన భర్త వన్నూరప్పపై ఎలాంటి తప్పు లేకపోయినా అక్రమ కేసులు పెట్టి, పదేపదే పోలీస్‌స్టేషన్‌కు రావాలని బెదిరిస్తున్నారని ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు. భయంతో వన్నూరప్ప గ్రామం వదిలి వెళ్లాల్సి వచ్చిందని ఆమె ఆవేదన తెలియజేశారు. స్పందించిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ వెంటనే బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి విషయాన్ని వివరించారు. టీడీపీ నేతలు కక్షపూరితంగా వైఎస్సార్సీపీ కార్యకర్తపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని, ఏదైనా ఉంటే చట్టపరంగా వ్యవహరించాలని, ఎటువంటి వ్యక్తిగత అభియోగాల కోసం ఇలాంటి వేధింపులు ఉంటే ఆచరణ ఆపాలని పోలీసులను కోరారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### మ్యాజిక్ డ్రైనేజీలను త్వరలో నిర్మిస్తాం : ఎంపీడీవో విజయలక్ష్మి

రాప్తాడు మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మ్యాజిక్ డ్రైనేజీల కోసం స్థలాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మ్యాజిక్ డ్రైనేజీల ద్వారా మురికి నీరు భూమిలోకి ఇంకిపోతుందని దీని ద్వారా డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు త్వరలోనే మ్యాజిక్ డ్రైనేజీలను నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాల్ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ఏపీవో సావిత్రి, ఫీల్డ్‌అసిస్టెంట్ శివ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురం ట్రైనర్లను అభినందించిన ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 11,12 వ తేదీలలో రెండు రోజులు సోమాజిగూడ కత్రియ స్టార్ హోటల్ నందు నిర్వహించబడిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ 241 బ్యాచ్ ఆఫ్లైన్ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ శ్రీ గంపా నాగేశ్వరరావు, ఐ సి ఐ నేషనల్ హెడ్ బోర్డ్ ఆది నారాయణ రెడ్డి, ఐసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి 28 రోజుల ఆన్లైన్, రెండు రోజుల ఆఫ్ లైన్ శిక్షణ పూర్తి చేసుకుని మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్లుగా మారిన అనంతపురం జిల్లా కు చెందిన 11మంది ట్రైనర్లను సర్టిఫికెట్, బ్యాడ్జీలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుండి 241- టి టి టీ డబ్ల్యూ ఎస్ ఇంచార్జి హెచ్.గురు ప్రసాద్ ఎంఈఓ 2 పెద్దవడుగూరు, మెంటర్ వి. ఆంజనేయులు ఎస్టీ టీచర్ పాల్గొనగా అనంతపురం జిల్లా చెందిన ప్రముఖ టీచర్ రిసోర్స్ పర్సన్ లు 11 మంది శిక్షణ పూర్తి చేశారు.

### పాపంపేట భూములపై

## నిష్పక్షపాత విచారణ జరిపి మాకు న్యాయం చేయండి

**-భయభ్రాంతులకు గురిచేసే వ్యక్తులపై చర్యలు తీసుకుని..మాకు రక్షణ కల్పించండి**

**- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు పాపంపేట గ్రామ ప్రజలు వినతి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : చట్టబద్ధంగా ఇళ్లు కట్టుకుని నివాసముంటూ...ప్రభుత్వానికి అన్ని రకాల పన్నులు కడుతూ జీవిస్తున్న మాకు.. ఇటీవల కాలంలో కొందరు ఈ భూముల మావంటూ.. తప్పుడు పత్రాలతో దౌర్జన్యం చేస్తున్నారని...నిష్పక్షపాత విచారణ జరిపి.. మాకు న్యాయం చేయాలని అనంతపురము రూరల్ మండలం పాపంపేట గ్రామ పంచాయతీలో నివాసముంటున్న ప్రజలు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పాపంపేట గ్రామ పంచాయతీ ప్రజలు మాట్లాడుతూ చరిత్ర పరంగా పాపంపేట పంచాయతీ భూములు 1964లో ప్రభుత్వం ఇనాము భూములుగా గుర్తించాబడ్డాయని, ఆ తర్వాత 1967లో రైత్వారీ పట్టాలుగా ప్రభుత్వం మంజూరు చేయబడ్డాయని తెలిపారు. రైత్వారీ పట్టాలు మంజూరు అయ్యాక... పాపంపేట గ్రామములో భూములు కొన్న తాము లేఔట్లు ఏర్పాటు




చేసుకుని..ఇళ్లు కట్టుకుని.. దాదాపు 15000 కుటుంబాలు నివాసముంటూప్రభుత్వానికి ఆస్తి పన్ను, నీటి, విద్యుత్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల కొందరు ఎలాంటి యాజమాన్య హక్కులు లేకపోయినా మా భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని...మా స్థలాల్లో పెద్ద ఎత్తున బోర్డులు ఏర్పాటు చేసి.. ఈ భూమి మాదేనంటూ..రద్దు చేయబడిన రిట్ పిటిషన్ బోర్డులను వెంకట్ చౌదరి, శ్రీరాములు పేర్లతో ఏర్పాటు చేసి..తప్పుడు ప్రచారాలు చేసి పంచాయతీలోని ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తులకు రాజకీయ మద్దతుత, అధికారుల అండతో మా భూములను అక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా..నిష్పక్షపాతమైన విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాపంపేట గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.






## కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టండి.

**- ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం అందచేత.**

**- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు**

మడకశిర, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ పాలనలో కల్తీ మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతుండడంతో అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. స్థానిక పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా..కల్తీ మద్యం అరికట్టాలి, కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్, నారా వారి సారా అరికట్టాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కల్తీ మద్యాన్ని అమ్ముతున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప మీడియా తో మాట్లాడుతూ, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి సీఎం చంద్రబాబు నాయుడు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తున్నారని, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నట్లున్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి అక్రమ దారులు సంపాదించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ పంచుకుంటున్నారన్నారు.. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారన్నారు. కాగ్ నివేదికల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదునెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం ?6,782.21 కోట్లు కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం ?6,992.77 కోట్లు మాత్రమే వచ్చింది. కేవలం 3.10% వృద్ధి మాత్రమే. ఎక్కడైనా ప్రతిఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదన్నారు. కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం దర్యాప్తును తూతూమంత్రంగానే సాగిస్తోందన్నారు. కల్తీ మద్యం అరికట్టే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసే ఉంటే ములకలచెరువు ఘటన అనంతరం సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు చేసి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారన్నారు.నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు బెల్ట్ షాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.అదేవిధంగా కల్తీ మద్యం పై తక్షణమే సిబిఐ దర్యాప్తు జరిగేలా ప్రభుత్వం చూడాలన్నారు. కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలను ప్రభుత్వం గుర్తించి అనర్హులను వెంటనే తొలగించాలని మద్యం షాపులను మళ్ళీ ప్రభుత్వమే నిర్వహించేలా అదేవిధంగా మద్యం విక్రయ సమయ వేళలు తగ్గించాలన్నారు. ప్రభుత్వ బడులు, దేవస్థానాలు వంటి పబ్లిక్ ప్లేసులలో ఏర్పాటుచేసిన వైన్ షాపుల లైసెన్స్ రద్దు చేసేవిధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఎక్సైజ్ ఆఫీసర్ కు వైస్సార్సీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్య నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, తాలూకా యూత్ వింగ్ అధ్యక్షులు శేషాద్రి, తాలూకా బూత్ కన్వీనర్ మల్లికార్జున, పట్టణ కన్వీనర్ సతీష్, ఐదు మండలాల నుంచి పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న టిప్పర్ - వ్యక్తి మృతి

తాడిపత్రి, మేజర్ న్యూస్: ఆటోను టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు రూరల్ పరిధిలోని చుక్కలూరు రోడ్డు సిద్ధార్థ గ్రానైట్ దగ్గర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో యూటర్న్ తీసుకుంటుండగా టిప్పర్ ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎల్లనూరు మండలానికి చెందిన దొడ్డ కట్టల కుళ్లాయప్ప (30) అనే వ్యక్తికి తీవ్ర గాయాలతో కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించినట్లు



నిర్ధారించారు. కుళ్లాయప్ప ప్యాసింజర్ ఆటో తోలుకొని కుటుంబ జీవనం సాగించేవాడని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పదుతున్నట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.



## హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించిన: క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలద పల్లి గ్రామపంచాయతీ సమీపంలో హంద్రీనివా కాలువ పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి ఆ పనులను  మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ తోటి సన్నిహితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి గత వారం రోజుల నుంచి హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు వస్తున్నాయి. ఇప్పటికే మానూరు చెరువు నిండి హారే సముద్రం చెరువుకు వస్తున్నాయి. అది కూడా ఇంకా మూడు నాలుగు రోజుల్లో పూర్తిగా నిండిన తర్వాత అమరాపురం మండలం హలకూర్ చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జాలాలు, అమరాపురం మండలం పోలిమేరకు వస్తున్న సందర్భంగా ఎంతో హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. అనంతరం అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు తాకడం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మీరే నా ధైర్యం - మీరే నా ప్రాణం..!

**- రాష్ట్రంలో ఏ రాజకీయ నాయకుడికి ఇంత ఆదరణ లేదు..**

**- మీరే నా దేవుళ్ళు.. పిలిస్తే 5నిమిషాల్లో వేలమంది వస్తారు...!**

**- ఎన్నికలు రానున్నాయి ప్రజల్లో తిరగండి..**

**- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కష్టపడే వ్యక్తి..**

**- రాష్ట్రంలోని ప్రత్యేకంగా చేయాలని తపనతో ఉన్నాడు..**

**- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**- తాడిపత్రిలో భారీ స్థాయిలో టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం..**

**- సమావేశంలో పాల్గొన్న 6వేలమంది టీడీపీ నేతలు కార్యకర్తలు నాయకులు**

**- ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన జెసి ప్రభాకర్ రెడ్డి**

**- కాకర్ల బ్రదర్స్ ను సస్పెండ్ చేస్తూ టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం**

**- పార్టీకి సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనకూడదంటూ సూచన**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో సోమవారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని మున్సిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వేల మంది కార్యకర్తలు నడుమ నిర్వహించారు. జెసి నివాసం నుంచి ద్విచక్రవాహనాలు, కార్లలో పసుపు జెండాలు కట్టుకొని భారీ ర్యాలీతో పద్మావతి కల్యాణ మండపానికి చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో టీడీపీ నేతలు, నాయకులు ప్రసంగించారు. అనంతరం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితులు సరిగా లేవన్నారు. నా ధైర్యం మీరే.. మీ నుంచే వచ్చిందన్నారు. నాకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే దేవుళ్ళు అన్నారు. మీరు లేనిదే నేను లేరన్నారు. కేవలం 5 నిమిషాలలో నేను పిలిస్తే నా ఇంటికి వేలాదిమంది వస్తారని ఏ రాజకీయ నాయకులకు ఇంత ఆదరణ లేదన్నారు. మమ్మల్ని



నమ్మిన వారి కోసం ప్రాణాలైనా ఇస్తామన్నారు.

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కష్టపడే వ్యక్తి :-**

యాడికి రాయల చెరువు ప్రాంతాలకు కాలువలను ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి సొంత నిధులతో ఖర్చుపెట్టి శుభ్రం చేసి నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పని చేయాలని కోరుకునే వ్యక్తి అన్నారు. నేను నా కొడుకు పని చేస్తూనే ముందుకు వెళ్తామని పిలుపునిచ్చారు. తాడిపత్రి మున్సిపాలిటీని నేను అభివృద్ధి చేస్తే నా కొడుకు మీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని కష్టపడుతున్నారన్నారు.

టెంపుల్ సిటీ అఫ్ రాయలసీమ చేయాలన్నదే నా తపన :- తాడిపత్రిని టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా చేయాలన్నదే తన తపనని జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలకు అడుగులు పడతాయన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీకి ఎన్నో అవార్డులు రివార్డులు సైతం రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని బెస్ట్ మున్సిపాలిటీ అవార్డు సైతం సొంతం చేసుకోవడం జరిగిందన్నారు.

**త్వరలో ఎన్నికలు వస్తున్నాయి ప్రజల్లో తిరగండి :-**

త్వరలో ఎన్నికలు వస్తున్నాయని నేను చెబితే సీట్లిచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటినుంచే ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజలలో పేర్లు వినపడేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. దయచేసి పబ్లిక్ లో తిరగాలని పలకరిస్తేనే గుర్తుంటామన్నారు.

**కాకర్ల బ్రదర్స్ ను టీడీపీ నుంచి సస్పెండ్ :-**

తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో కాకర్ల బ్రదర్స్ క్రమ శిక్షణ ఉల్లంఘనకు పాల్పడుతూ వర్గ, గ్రూపు, కుల రాజకీయాలు ప్రోత్సాహిస్తున్నారు. అలాగే కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తో సన్నిత, అంతర్గత వ్యాపారులు చేస్తూ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా వ్యవహరించడం, పార్టీకి, పార్టీ క్యాడర్ కి నష్టపరిచే చర్యలు చేస్తున్న కాకర్ల బ్రదర్స్ కాకర్ల రంగనాథ్, జగన్నాథ్, రంగనాయకులను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం చేశారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలు కార్యకలాపాలలో ఎక్కడ కూడా పాల్గొనకూడదని ఈ సమావేశంలో కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.